**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:292 | శుక్రవారం , మే 23 ,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# పాక్‌ను మోకాళ్ల మీద కూర్చోబెట్టాం: ప్రధాని మోదీ

- భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని మోదీ అన్నారు.
- ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లోనే బదులిచ్చాయని పేర్కొన్నారు.
- "ఆపరేషన్ సిందూర్" విజయవంతమైందని, ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని తెలిపారు.
- "సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు" అని వ్యాఖ్యానించారు.
- పాక్‌లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉందని, అణుబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదని స్పష్టం చేశారు.



మన భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ను ఉద్దేశించి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని రాజస్థాన్‌లోని బికనేర్‌లో మాట్లాడారు.
'సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు. ఏప్రిల్ 22న ఉగ్రదాడికి ప్రతిగా 22 నిమిషాల్లో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాం. ఉగ్రమూకలను మట్టిలో కలిపేశాం. నా సిరల్లో రక్తం కాదు సిందూరం ప్రవహిస్తోంది. పాక్‌లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉంది. అణుబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదు. పేజి 2లో



## చెట్లు తొలగించడం కాదు.. మొక్క నాటడం నేర్చుకోవాలి

**ప్రజలు ప్రకృతితో మమేకం కావాలని పిలుపునిచ్చారు.**
**చెట్లు తొలగించడం కాదని, మొక్క నాటడం నేర్చుకోవాలని చెప్పారు.**
**ప్రకృతి నుంచి తీసుకోవడమే కాదు, ప్రకృతికి తిరిగి ఇవ్వడానికి అలవాటు పడాలన్నారు.**



విజయవాడ: ప్రజలు ప్రకృతితో మమేకం కావాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన జీవ వైవిధ్య వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. చెట్లు తొలగించడం కాదని.. మొక్క నాటడం నేర్చుకోవాలని చెప్పారు. ప్రకృతి నుంచి తీసుకోవడమే కాదు.. ఇవ్వడానికి అలవాటు పడాలన్నారు. సహజంగా పెరిగిన మొక్కలు మనకు అవసరం కాకపోవచ్చని.. కానీ ఇవి జీవవైవిధ్యానికి తోడ్పడతాయని వివరించారు. మన పెరట్లో ఏం చేయగలం.. జీవ వైవిధ్యానికి ఎలా తోడ్పడగలమో ఆలోచించాలని సూచించారు.

## ఎమ్మెల్యేలూ.. మీ ఆలోచనేంటో చెప్పండి




జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో సీఎం మీటింగ్ పై సర్వత్రా చర్చ
లోకల్ బాడీ ఎన్నికలకు గ్రౌండ్ రిపోర్ట్ రెడీ చేస్తున్నారా
పాలనపై ఎమ్మెల్యేల అభిప్రాయం తీసుకుంటున్నారా
ఇంటెలిజెన్స్ రిపోర్టును, ఎమ్మెల్యేలతో భేటీలో వచ్చిన అంశాలను చెక్ చేసుకుంటున్నారా

2 లో



## ఏ పంటలు సాగు చేయాలో రైతులకు ముందే చెప్పాలి: సీఎం చంద్రబాబు

- ప్యూర్ జ్యూస్‌లపై జీఎస్టీ తగ్గింపునకు కృషి చేస్తానని సీఎం తెలిపారు.
- తితిదే ప్రసాదంగా మ్యాంగో జ్యూస్ ఇవ్వాలని భావిస్తున్నట్లు చెప్పారు.
- రైతుల సమస్యలపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు గురువారం సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్నారు.



అమరావతి: ఏ పంటలు సాగు చేయాలో రైతులకు ముందే చెప్పాలని అధికారులకు ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. పంటలు, గిట్టుబాటు ధరలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బర్లీ పొగాకు మెట్రిక్ టన్నుకు రూ.12,000, కోకో కేజీకి రూ. 500 ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. పొగాకు, కోకో పంటలను కంపెనీలే కొనుగోళ్లు చేసేలా చూడాలని అధికారులను

### సీఎం చంద్రబాబు రెండ్రోజుల ఢిల్లీ పర్యటన

2లో

## డిప్యూటీ సీఎం పవనన్నకు నా శుభాభినందనలు



కర్ణాటక నుంచి ఏపీకి కుంకీ ఏనుగులు రప్పించిన నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు.

2లో

## శ్రీశైలం, సాగర్ నుంచి ఏపీకి 4 టీఎంసీలు.. తెలంగాణకు 10.26 టీఎంసీలు

హైదరాబాద్: వేసవి నీటి అవసరాల దృష్ట్యా శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి ఏపీకి 4 టీఎంసీలు, తెలంగాణకు 10.26 టీఎంసీలు విడుదల చేయనున్నారు. ఈ మేరకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీశైలంలో 800 అడుగులు, సాగర్‌లో 505 అడుగుల వరకు నీటిని వినియోగించుకోవచ్చని పేర్కొంది. ఏపీ అవసరాల కోసం సాగర్ కుడి కాల్వ నుంచి రోజుకు 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని నిర్ణయించింది. శ్రీశైలంలో జులై నెలాఖరు వరకు 800 అడుగుల కనీస మట్టం కొనసాగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.



## భోగాపురం ఎయిర్‌పోర్టుకు 500 ఎకరాలు కేటాయిస్తూ ఉత్తర్వులు

2లో

# సంపాదకీయం

## ఇందిర, మోదీ... ఇద్దరూ ఇద్దరే

భారతదేశం %- పాకిస్థాన్ మధ్య 1971 యుద్ధం, బంగ్లాదేశ్ ఆవిర్భావంబీ 2025లో ఆపరేషన్ సిందూర్‌బీ ఈ రెండు సందర్భాల్లోనూ భారత్-అమెరికా మధ్య నెలకొన్న దౌత్య సంబంధాలు ప్రపంచ రాజకీయాల మీద ప్రభావం చూపాయి. భారత ప్రధానమంత్రులు ఇందిరాగాంధీ నుంచి నరేంద్ర మోదీ దాకా, అమెరికా అధ్యక్షులు రిచర్డ్ నిక్సన్ నుంచి డొనాల్డ్ ట్రంప్ దాకా ఈ రెండు సందర్భాల్లోనూ నేతృత్వ శైలుల మధ్య తేడాలు, దౌత్య నైపుణ్యాలు, రాజకీయ వ్యూహాలు, పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలను అరికట్టే దిశగా భారతదేశం ఎదుర్కొన్న సవాళ్ళను విశ్లేషించడం ఒక సవాలే. 1971లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ అనుసరించిన పాకిస్థాన్ పక్షపాత దౌత్యతంత్రంబీ 2025లో ట్రంప్ అహంభావ, అనిర్ణయాత్మక రాజకీయ వైరుధ్యం... ఇవి రాజకీయ దౌత్య అధ్యయనాల్లో చర్చకు రావాల్సిన అంశాలు. నిక్సన్‌కు యాహ్యాఖాన్ మీద ప్రేమ లేకపోయినా, అమెరికా ప్రయోజనాల కోణంలో పాకిస్థాన్‌ను వెనకేసుకొచ్చి సహాయం అందించాడు. ట్రంప్ ప్రతిస్పందన వ్యక్తిగత ఆడంబరం. భారతదేశం-పాకిస్థాన్ ఉద్రిక్తతల మధ్య కాల్పుల విరమణకు తానే కారకుడన్నట్లు, అదేపనిగా ఆర్భాటంగా చెప్పుకున్నాడు. డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలేని నేత. అణ్వాయుధ ఉద్వేగాలకు ఆస్కారమున్న భారత ఉపఖండం విషయంలో, అగ్రరాజ్యాధినేతగా ప్రదర్శించాల్సిన గంభీరత, వ్యూహాత్మకత చతురత ట్రంప్ మాటలోను, నడతలోను ఇసుమంతైనా లేదు. ఇది దౌత్యనీతికి విరుద్ధం. ఇందిరా గాంధీ నేతృత్వంలోని వ్యూహాత్మక, యుద్ధ-దౌత్యనీతి నిర్ణయాలు భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా నిలిపాయి. నరేంద్రమోదీ నేతృత్వంలో జాగరూకతతో, ఒక్కొక్క అడుగు ముందుకు వేయాల్సి వచ్చింది. అమెరికా విదేశీ విధానంలో సంభవించిన మార్పులు, అంతర్జాతీయ స్థితిగతులే దీనికి కారణం. నిక్సన్‌ను ధీరోదాత్తంగా ఎదుర్కొన్న ఇందిరా గాంధీ భారత్‌కు చరిత్రాత్మక విజయాన్ని అలవోకగా సమకూర్చారు. వర్తమాన వాతావరణానికి అనుగుణంగా, ట్రంప్ అనిశ్చితి నేపథ్యంలో, నరేంద్ర మోదీ అత్యంత జాగ్రత్తగా, స్వల్ప స్పందనతో సమయానుకూలంగా వ్యవహరించాల్సి వచ్చింది. అంతిమంగా, ఇందిర, మోదీలు ఇరువురూ, వారివారి పరిస్థితులకు అనుగుణంగా విజయాన్నే సాధించారు. నిక్సన్ వ్యూహాత్మక అమెరికాకు ప్రతినిధి.

ట్రంప్ చరిత్రతో సంబంధం లేకుండా, ప్రాదేశిక సమస్యల సంక్లిష్టతను పట్టించుకోకుండా, అవగాహనా రాహిత్యంతో వ్యవహరించారు. నిక్సన్ వైఖరి చర్చనీయాంశమే అయినప్పటికీ, అది సంస్థాగత పాలనాచక్రానికి అనుగుణంగా ఉన్నది. ట్రంప్ వ్యాఖ్యలు అమెరికా స్థాయికి ఏమాత్రం తగనివి. అవి విదేశాంగ విధానాన్ని వ్యక్తిగత ఆకాంక్షలుగా మలిచే ఆందోళనకర దృక్పథాన్ని ప్రతిబింబించాయి. భారత్, అమెరికాలు కాలక్రమంలో పరిస్థితులకు అనుగుణంగా మార్పునకు గురయ్యాయి. భారత్ ఇనుమడించిన ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకుపోతుంటే, అమెరికా దౌత్యం గణాంకాల చట్రంలో ఇరుక్కుపోయింది. లాభనష్టాలు బేరీజు వేసుకుంటూ, అసందర్భ ప్రదర్శనల దిశగా జారిపోయింది. 1971 యుద్ధం ద్వారా ఉపఖండంలో తన ప్రాదేశిక ఆధిపత్యాన్ని దృఢపరచుకున్నది భారత్. 2025 పాక్-భారత్ సంఘర్షణ 'ప్రదర్శనాత్మక దౌత్యానికి' ఉన్న పరిమితులను బహిర్గతం చేసింది. నిక్సన్-ట్రంప్, ఇందిర-మోదీల మధ్య తారతమ్యాన్ని, 1971-2025 మధ్యన చోటుచేసుకున్న విభిన్న భౌగోళిక-రాజకీయ ఘట్టాలను విశ్లేషణ చేయడం అవసరం. నిక్సన్, ట్రంప్‌లు భారత్-పాకిస్థాన్ సంక్షోభాలకు ఎలా స్పందించారు? ఇందిర, మోదీల ప్రతిస్పందనలు ఎలా భిన్నంగా అభివ్యక్తమయ్యాయి? అనేవి పరిశోధనకు అనువైన అంశాలు. వ్యూహాత్మక దౌత్యం, ప్రదర్శనాత్మక దౌత్యం మధ్య తేడాను విశ్లేషించడం, దేశవాళీ స్థాయిలో ఇందిర, మోదీల నాయకత్వ బలాన్ని, అంతర్జాతీయ వ్యవహారాలకు ఎలా అన్వయించారో గమనించడం, భారత వ్యూహాత్మక ప్రయోజనాల కోణంలో అమెరికా నాయకత్వాన్ని విశ్లేషణతో చూపడం లాంటి అంశాలన్నీ పరిశోధనకు తగినవే. బంగ్లాదేశ్ ఆవిర్భావాన్ని మిగతా ప్రపంచం ఆశ్చర్యంతో వీక్షిస్తుండగా, ప్రధాని ఇందిరాగాంధీ అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌కు ఆవేదనతో, ఆవేశంతో రాసిన ఉత్తరాన్ని 1971 డిసెంబర్ 17న న్యూయార్క్ టైమ్స్ 'మిసెస్ గాంధీ రైట్స్ టు ప్రెసిడెంట్: యూఎస్ కుడ్ హావ్ అవర్టెడ్ వార్' శీర్షికతో ప్రచురించింది. దశాబ్దాలపాటు గుర్తుంచుకునే అపూర్వమైన 'దౌత్యపూరిత సంభాషణగా' భావించాల్సిన ఆ ఉత్తరంలో ఇందిరాగాంధీ- "మేము తప్పెక్కడ చేశామో మీరు చెప్పగలరా నిక్సన్?" అని అమెరికాను ధీటుగా, సూటిగా ప్రశ్నించారు.

పక్షపాతంపై వ్యంగ్య స్పందనగా కాకుండా, సహేతుకమైన విమర్శగా నిలిచిందది. ఇందిరా గాంధీ ఆవేశానికి చాలా కారణాలు ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు నిక్సన్ పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యవహరించడం, తూర్పు పాకిస్థాన్‌లో రాజకీయ పరిష్కారాన్ని సాధించడానికి ఇందిరాగాంధీ హెన్రీ కిసింజర్‌కు ఇచ్చిన సూచనలు విఫలం కావడం, అమెరికా అణ్వస్త్ర నౌక బంగాళాఖాతంలోకి ప్రవేశించడం, అమెరికా నుంచి వెలువడిన వ్యాఖ్యలన్నీ భారతదేశంపై అది కక్షపూరితంగా ఉన్నదన్న భావనను కలిగించడం... ఇవన్నీ కలిసి ఇందిరాగాంధీ నిక్సన్‌కు ఉత్తరం రాయడానికి దారితీశాయి. ఈ లేఖను ఆమె నేరుగా నిక్సన్‌కు పంపారు. అంతర్జాతీయంగా ఒంటరిదైనా, ఇందిరాగాంధీ నాయకత్వంలో భారతదేశం 1971 యుద్ధంలో గెలిచింది. సోవియెట్ యూనియన్‌తో స్నేహ ఒప్పందం, స్వదేశీ ఆయుధ బలం ఆధారంగా బంగ్లాదేశ్‌ను స్థాపించగలిగింది. గెలుపు తరువాత కూడా ఇందిరాగాంధీ ఓర్పుతో, సంయమనంతో, రాజనీతిజ్ఞతతో వ్యవహరించారు. "మాకు ఎటువంటి పాకిస్థాన్ భూభాగం అవసరం లేదు.తూర్పు పాకిస్థాన్‌గా ఉండి, ఇప్పుడు బంగ్లాదేశ్‌గా మారిన భూభాగం పట్లా, పశ్చిమ పాకిస్థాన్ భూభాగం పట్లా మాకు ఎలాంటి ఆకాంక్షా లేదు" అని ఆమె స్పష్టం చేశారు. "మాకు శాశ్వత శాంతి కావాలి, కానీ పాకిస్థాన్ దీనికి సిద్ధంగా ఉందా?" అనే ప్రశ్న సంధించారు. రాజకీయ పరిష్కారాన్ని సాధించేందుకు అమెరికా తన శక్తి, ప్రభావం, అధికారాలను వినియోగించి ఉండినట్లయితే, భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధం తప్పించగలిగేది అని ఇందిరా గాంధీ తన లేఖలో పేర్కొన్నారు. అర్ధ శతాబ్దం తర్వాత, 2025లో చరిత్ర మరోలా పునరావృతమైంది. ఒకవైపు, నరేంద్రమోదీ నేతృత్వంలోని భారత్, ప్రపంచీకరణ రాజకీయాలపై ఆధారపడినదిగా మారింది. మరోవైపు, పాకిస్థాన్‌ను ప్రపంచ వేదికలపై ఒంటరిపరిచే పనిలో బిజీగా ఉంది. అప్పటి భారత్ "ఒంటరిగా నిలబడి గెలిచిన దేశం" కాగా ఇప్పటి భారత్ "సహచరులతో కలిసి గెలవాలనుకునే దేశం". ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో విజయవంతమైన ఆపరేషన్ సిందూర్ భారతదేశ సామర్థ్యాన్ని, ప్రపంచానికి చాటిచెప్పింది.

తాను కోరుకున్న లక్ష్యాలను సాధించిన తరువాత పాకిస్థాన్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. పిలవని పేరంటంలాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వచ్చారు. సోషల్ మీడియా వేదికగా అసందర్భ ప్రకటనలు చేశారు. తానే మాట్లాడి ఇరుదేశాల మీద ఒత్తిడి పెంచి కాల్పుల విరమణ కోసం ఒప్పించానని ప్రకటించారు. అమెరికా అంతర్గత రాజకీయాల్లో తనకు మెప్పు లభించేలా ట్రంప్ వ్యవహార శైలి నడిచింది. ఓర్పు, నేర్పు, చిత్తశుద్ధి, రాజకీయ పరిపక్వతతో ఇందిరాగాంధీ నిక్సన్‌కు ధీటుగా సమాధానం చెప్పి, దేశాన్ని గౌరవంతో ముందుకు నడిపించారు. ఇప్పుడు భారత్ ఒక గ్లోబల్ శక్తిగా ఎదిగిపోయింది. అమెరికాతో వ్యవహరించాల్సిన అవసరం వచ్చినప్పుడు ట్రంప్ నమ్మదగిన వ్యక్తి కాదని మోదీ గుర్తించి ఉంటారు. అందుకే ట్రంప్ మాటలను పట్టించుకోకుండా వ్యవహరించారు. 1971లో ప్రపంచంలో తన స్థానం కోసం పోరాడిన భారతదేశం, 2025లో ప్రపంచంలో తన గౌరవాన్ని నిలబెట్టుకునే స్థాయికి వచ్చింది. రెండు సందర్భాలూ భారతదేశానికి ఒకే పాఠాన్ని నేర్పాయి- అంతర్జాతీయ వ్యవహారాల్లో శాశ్వత మిత్రులూ, శాశ్వత శత్రువులూ ఉండరని. శక్తి సామర్థ్యాలను, మైత్రిని, విశ్వసనీయతను సమపాళ్లలో నైపుణ్యంగా వినియోగించగల నాయకత్వమే నిర్ణయాత్మకమవుతుంది. ఇందిరాగాంధీ భారత్‌ను

# డిప్యూటీ సీఎం పవనన్నకు నా శుభాభినందనలు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: కర్ణాటక నుంచి ఏపీకి కుంకీ ఏనుగులు రప్పించిన నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన పోస్టు చేశారు.

"ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రైతు సోదరుల కష్టాలకు చెక్ పెట్టేందుకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను రప్పించిన డిప్యూటీ సీఎం పవనన్నకు నా శుభాభినందనలు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఏనుగుల విధ్వంసంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని పలమనేరు ప్రాంత రైతన్నలు నా దృష్టికి తెచ్చారు. అన్నదాతల ఇక్కట్లను తొలగించేందుకు పవనన్న ప్రత్యేకంగా చొరవ చూపి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించారు. ఏపీ అవసరాలకు మరిన్ని కుంకీ ఏనుగులు ఇస్తామని హామీ ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కూడా నా కృతజ్ఞతలు" అని లోకేశ్ పేర్కొన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టుకు 500 ఎకరాలు కేటాయిస్తూ ఉత్తర్వులు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఏవియేషన్ హబ్ నిర్మాణంలో భాగంగా సిటీ సైడ్ డెవలప్‌మెంట్ కోసం 500 ఎకరాలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీవీఐఏఎల్ సంస్థకు 500 ఎకరాల భూ కేటాయింపునకు రాష్ట్ర క్యాబినెట్ ఇటీవలే ఆమోదం తెలిపింది. మాస్టర్‌ప్లాన్ ప్రకారం విమానాశ్రయం అభివృద్ధి కోసం 1,733 ఎకరాలు, జాతీయ రహదారి నుంచి విమానాశ్రయ అనుసంధానం కోసం 92 ఎకరాల మేర ప్రతిపాదన చేశారు. విమానాశ్రయంలో కార్గో ఏరియా కోసం 83.5 ఎకరాలు, నార్త్ టెర్మినల్ భవనం కోసం 98 ఎకరాలు, ఎయిర్ పోర్టు బౌండరీ కోసం 494 ఎకరాల మేర ప్రతిపాదించారు. నివాస ప్రాంతం, ఇతర అవసరాల కోసం 201 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

ఏటా 36 మిలియన్ల మంది ప్రయాణికుల రాకపోకలకు వీలుగా మూడు దశల్లో అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి మాస్టర్ ప్లాన్ రూపొందించారు. దీని ప్రకారం 2,703 ఎకరాలు కేటాయించాల్సి ఉన్నా.. వైకాపా ప్రభుత్వం 2,203 ఎకరాలు మాత్రమే కేటాయించింది. ప్రస్తుతం ప్రాజెక్టు వయబిలిటీతో పాటు భవిష్యత్ అవసరాలు, సిటీ సైడ్ డెవలప్‌మెంట్ కోసం 500 ఎకరాలు కేటాయిస్తూ కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# ఎమ్మెల్యేలూ.. మీ ఆలోచనేంటో చెప్పండి

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల వారీగా రివ్యూలు చేస్తున్నారు. ఎమ్మెల్యేలతో విడివిడిగా మాట్లాడుతున్నారు. ఇప్పటికే మూడు జిల్లాల రివ్యూలు పూర్తయ్యాయి. సమస్యలు ఏం ఉన్నాయ్.. ఏం చేద్దాం.. మీ పనితీరు ఎలా ఉంది.. ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది అంటూ ఆరా తీస్తున్నారని సమాచారం.

ఎమ్మెల్యేల ఆలోచనలేంటో చెప్పాలని కోరుతున్నారు. ఎమ్మెల్యేలకు ఉన్న ప్రజాసంబంధ అవసరాలు, బాధలు వినేందుకు తాను సిద్ధమంటున్నారు. ఇప్పటి వరకు నాగర్ కర్నూల్, మేడ్చల్ మల్కాజ్ గిరి, మెదక్ జిల్లాల ఎమ్మెల్యేలతో మాట్లాడారు.గతంలో మాదిరి కాకుండా ఈసారి ఒక్కో ఎమ్మెల్యేతో విడివిడిగా భేటీ అయినట్టు తెలిసింది. ప్రతి ఎమ్మెల్యేతో 10 నుంచి15 నిమిషాలపాటు మాట్లాడిన సీఎం ఎమ్మెల్యేల అభిప్రాయాలను వినడంతోపాటు వారికి దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. నియోజకవర్గాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకురావాలని, కాంగ్రెస్ నుంచి గెలిచిన ప్రతి ఎమ్మెల్యే తనకు సమానమేనని, అందరికీ తగిన ప్రాధాన్యం ఉంటుందన్నారు.

### పంచాయతీ ఎన్నికల కోసమేనా

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతన్నట్టుగా కనిపిస్తోంది. ఇందులో భాగంగానే సీఎం జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారని, నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్నారని సమాచారం. ఈ క్రమంలోనే సర్పంచులకు ప్రభుత్వం బకాయి పడి ఉన్న బిల్లులను రిలీజ్ చేసిందని సమాచారం. రూ. 10 లక్షల లోపు ఉన్న బిల్లులను ప్రభుత్వం రిలీజ్ చేసింది.

నిన్న ఒక్క రోజే 153 కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లులను ప్రభుత్వ విడుదల చేసింది. త్వరలోనే రైతు భరోసా వేసేందుకు కూడా సిద్ధమవుతోందని సమాచారం. జూన్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహిస్తే ఎలా ఉంటుందనే ప్రస్తావన కూడా ఈ సందర్భంగా వచ్చినట్టు సమాచారం. మొదట పంచాయతీ ఎన్నికలు నిర్వహించి.. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనుందనే చర్చ ఉంది.

### సీఎం దగ్గర ఇంటెలిజెన్స్ రిపోర్ట్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో నియోజకవర్గాల వారీగా ఇంటెలిజెన్స్ రిపోర్టు ను తెప్పించుకున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వం ఇప్పటికే పలు హామీలను అమలు చేసిన దరిమిలా గ్రౌండ్ రిపోర్ట్ ఏమిటన్న అంశంపై క్షేత్ర స్థాయిలో వివరాలు సేకరించారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేలతో విడివిడిగా భేటీ అవుతూ.. స్థానిక అంశాలపై చర్చిస్తూ వాటిని పరిష్కరించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్న క్రమంలో వారి పనితీరుపైనా చర్చ జరుగుతోందని సమాచారం.

# డార్క్ వెబ్‌లో ఆ విద్యార్థి కార్యకర్తకు అకౌంట్లు..

భారత ప్రభుత్వం పాక్‌లోని ఉగ్రవాదులపై చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను, కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ.. సోషల్ మీడియాలో పోస్టులు చేసిన కేరళకు చెందిన విద్యార్థి కార్యకర్త రెజాజ్ ఎం షీబా సిద్ధిఖ్‌ను మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ ఇటీవల అదుపులోకి తీసుకుంది. దర్యాప్తులో భాగంగా అతడికి ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయని.. నిషిద్ధ డార్క్‌వెబ్‌సైట్లలో పలు అకౌంట్లు ఉన్నాయని గుర్తించినట్లు అధికారులు పేర్కొన్నారు. అతడు డార్క్‌వెబ్‌లో చురుగ్గా ఉన్నాడని.. అందులో దేశవ్యతిరేక పోస్టులను అనుసరిస్తూ.. వాటికి మద్దతు పలుకుతున్నట్లు గుర్తించామని అన్నారు.

రెజాజ్‌కు పాకిస్థాన్‌కు చెందిన పలు ఉగ్ర సంస్థలలో సభ్యత్వం కూడా ఉన్నట్లు తెలిపారు. మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి అతడి వద్ద ఉన్న డిజిటల్ పరికరాలను సైబర్-ఫోరెన్సిక్ ప్రయోగశాలకు పంపినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో అతడు చేసిన పోస్టులలో నాగ్‌పుర్‌లోని ఒక రైఫిల్ దుకాణాన్ని సందర్శించి.. తుపాకీ పట్టుకొని తీసుకున్న ఫొటోలు ఉండడంతో అతడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని పేర్కొన్నారు. అతడికి ఇంకా ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయనే విషయాలు తెలుసుకోవడానికి సోషల్ మీడియా అకౌంట్లను తనిఖీ చేస్తున్నామని అన్నారు.

డార్క్‌వెబ్ అంటే?

డార్క్ వెబ్‌లో కంటెంట్ మొత్తం ఎన్‌క్రిప్ట్ చేస్తారు. దాన్ని వాడాలంటే ప్రత్యేక బ్రౌజర్లు వినియోగించాలి. ద ఆనియన్ రింగ్ (టార్), ఫ్రీ నెట్, ఇన్‌విజిబుల్ ఇంటర్నెట్ ప్రాజెక్ట్, ద అమీజక్ ఇన్‌కాగ్నిటో లైవ్ సిస్టమ్ (టైల్స్), వోనిక్స్ అందుకు ఉదాహరణలు. డార్క్ వెబ్‌ను

# పాక్‌ను మోకాళ్ల మీద కూర్చోబెట్టాం: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవు. చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించే. ఉగ్రదాడి జరిగితే.. పాక్ ఆర్మీ, ఆర్థికవ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మనం స్పష్టంచేశాం. మన దేశానికి న్యాయంగా చెందాల్సిన నీరు ఇక పాక్‌కు ప్రవహించదు. భారత ప్రజల జోలికివస్తే.. గట్టి గుణపాఠం తప్పదు" అని రాజస్థాన్ వేదికగా హెచ్చరికలు చేశారు.

"భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీ కృషి జరుగుతోంది. ఈ దిశగా గత 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా పనిచేశాం. భారత రైలు నెట్‌వర్క్ ఆధునికీకరిస్తున్నాం. వేగం, పురోగతికి వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రతీకలు" అంటూ కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునర్నిర్మించిన దేశ్‌నోక్ స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే బికనేర్-ముంబయి ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే దేశ్‌నోక్‌లోని కర్ణిమాత ఆలయంలో పూజలు చేశారు.

ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. దానికి బదులుగా ఆపరేషన్ సిందూర్ పేరిట పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను భారత బలగాలు ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే.

# ఏ పంటలు సాగు చేయాలో రైతులకు ముందే చెప్పాలి: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

మద్దతు ధర కన్నా తగ్గితే రైతులను నేరుగా ఆదుకోవాలన్నారు. రైతులు నష్టపోకుండా ఈ ఏడాది హెచ్డీ బర్లీ పొగాకు రకానికి క్రాప్ హాలీడే ప్రకటిస్తున్నట్లు సీఎం వెల్లడించారు. ఫ్రూట్ జ్యూస్‌లపై జీఎస్టీ తగ్గింపునకు కృషి చేస్తానని సీఎం తెలిపారు.

తితిదే ప్రసాదంగా మ్యాంగో జ్యూస్ ఇవ్వాలని భావిస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు గురువారం సాయంత్రం దిల్లీ వెళ్లనున్నారు. కేంద్ర మంత్రులతో రైతుల సమస్యలపై చర్చించనున్నారు. ఈ నేపథ్యంలోనే కేబినెట్ సబ్ కమిటీతో సీఎం సమీక్ష నిర్వహించారు.

# సీఎం చంద్రబాబు రెండ్రోజుల దిల్లీ పర్యటన

మొదటిపేజీ తరువాయి

అమరావతి: రెండ్రోజుల పర్యటన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీకి బయలుదేరి వెళ్లారు. శుక్రవారం ఏడుగురు కేంద్రమంత్రులతో సీఎం భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులు, కేంద్ర పథకాలపై మంత్రులతో చర్చించి సహకారం కోరనున్నారు. నూతన క్రిమినల్ చట్టాల అమలు తీరుతెన్నులపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్వహించే సమీక్షకు చంద్రబాబు హాజరుకానున్నారు. ఢిఫెన్స్ పరిశ్రమలు, స్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ తయారీ పరిశ్రమలు, పోలవరం, బనకచర్లకు కేంద్ర సాయం, ప్రతి ఇంటికీ తాగునీరు, రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు తదితర అంశాలపై సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో ప్రధానంగా చర్చించనున్నారు.

### సీఎం దిల్లీ పర్యటన షెడ్యూల్..

శుక్రవారం ఉదయం 10గంటలకు పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం భేటీ కానున్నారు

ఉదయం 11 గంటలకు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం

మధ్యాహ్నం 12గంటలకు జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ

మధ్యాహ్నం ఒంటిగంటకు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో సమావేశం

సాయంత్రం 3గంటలకు ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం భేటీ

సాయంత్రం 4 గంటలకు కేంద్ర హోంమంత్రి అధ్యక్షతన కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై సమీక్షకు హాజరుకానున్న సీఎం

రాత్రి 9గంటలకు సీఎం చంద్రబాబును కలవనున్న కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్

24న భారత్ మండపంలో జరిగే నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశానికి హాజరుకానున్న సీఎం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

# కొత్త రేషన్‌కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరం లేదు



విజయవాడ: రేషన్‌కార్డు కోసం కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దరఖాస్తు స్వీకరించిన 21 రోజుల్లో దాన్ని పరిష్కరిస్తామని తెలిపారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.

కొత్త రేషన్‌కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరమంటూ జరుగుతున్న ప్రచారంపై ఆయన స్పందించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యారేజ్ సర్టిఫికెట్, పెళ్లికార్డు, పెళ్లి ఫొటో అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది ఎలాంటి పొరపాట్లు రేషన్‌కార్డుకు ఎవరు దరఖాస్తు చేసినా స్వీకరించాలన్నారు. ఏమైనా సందేహాలుంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని మంత్రి మనోహర్ సూచించారు. 4.24 కోట్ల మందికి జూన్‌లో ఉచితంగా రేషన్‌కార్డులు జారీ చేస్తామన్నారు. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం తమ వద్ద ఉందని.. అందులో ఎక్కడా లోపం లేదన్నారు.

ప్రభుత్వం సామాన్యుడికి అందుబాటులో ఉంటూ సాంకేతికతను ఉపయోగించుకుని ముందుకెళ్తోందని చెప్పారు. క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ రైస్‌కార్డు ఇస్తామని తెలిపారు. దీనికోసం క్షేత్రస్థాయిలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు. వయసుతో సంబంధం లేకుండా కుటుంబసభ్యులు ఎవరైనా రేషన్‌కార్డులో యాడ్ చేసుకోవచ్చని తెలిపారు. తొలగింపునకు మాత్రం మరణించిన వారి పేర్లనే ప్రస్తుతానికి పరిగణనలోకి తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. కార్డులో 'హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ' మార్చేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. నమోదైన తప్పుడు వివరాలను సరిచేసేందుకు జాయింట్ కలెక్టర్ వరకు వెళ్లకుండా తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పించామని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలి

- పట్టణ పేదలకు ఉపాధి హామీ పని పెట్టాలి
- ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈనెల 30న కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపు

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.22)**
**జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**

ఈనెల 30న గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలను విడుదల చేయాలని,పట్టణ పేదలకు ఉపాధి హామీ పని పెట్టాలని,ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు,పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయు)జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.గురువారం రోజున బీబీనగర్ మండల పరిధిలోని బీబీనగర్ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కార్మికులతో కలిసి ధర్నాను జయప్రదం చేయాలని కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది.ఈ



సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలు,వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేయడం వలన వామపక్షాల ఒత్తిడి మేరకు యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి వంద రోజుల పని గ్యారెంటీ చేస్తూ తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నదని అన్నారు.మరోపక్క పట్టణాలు,మున్సిపాలిటీలు,కార్పొరేషన్లు,నగర పంచాయతీల ఏర్పాటు పేరుతో గ్రామాలను విలీనం చేసి ఉపాధి హామీ పనిని బంద్ చేసి లక్షలాది మంది వ్యవసాయ కూలీలకు పని లేకుండా చేశారని ఆవేదన వెలిబుచ్చారు.ప్రతి సంవత్సరం కూలీల సంఖ్య పెరుగుతుంటే బడ్జెట్లో నిధులు మాత్రం తగ్గిస్తున్నారని,ఈ సంవత్సరం 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని అడిగితే రూ.86 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు.కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధి హామీని అందులో పని చేస్తున్న కూలీలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని,కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని,పని ప్రదేశంలో త్రాగునీరు, నీడకు టెంట్, మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు కల్పించాలని, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పార, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని ,సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని,నాలుగు కిలోమీటర్ల దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని,ఆధార్ కార్డు ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని,ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,వాచర్లు,మెట్లను ప్రత్యేకంగా గుర్తించాలని,ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యం అందించాలని,మరణిస్తే 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని,కార్మికులు పని అడిగినప్పుడు పని ఇవ్వకుంటే చట్టం ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని,సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి,రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్స్ తో నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు,పేదలు ఎత్తున పాల్గొనాలని నర్సింహ కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్,ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మరి సునీత,ఉపాధి హామీ కార్మికులు దేవరుప్పల సత్యలక్ష్మి,బింగి లావణ్య,గుండగళ్ల లావణ్య,ఉడత నరసింహ,పేరబోయిన బాల్ నరసింహ,కుశంగల పుష్పమ్మ,సుక్క పద్మ,రాంపల్లి భాగ్య,గుండగల్ల దీపిక,కుక్కదూవ్ పద్మ,గంగాదేవి పద్మ,కశంగల రేణుక,కుశంగల కల,పొట్ట యాదగిరి,మంగ బాలయ్య,పొట్ట మైసమ్మ,పక్క లక్ష్మమ్మ,కమలమ్మ,అలివేలు,బాలమని తదితరులు పాల్గొన్నారు.

## హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రంగంపల్లి లోని సఖీ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**జనసముద్రం న్యూస్ : మే 22 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు అందించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగంపల్లి లోని సఖీ సెంటర్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా రిలీఫ్ రావాలని, ఇటువంటి కెసుల పై ఆధిక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. సఖీ సెంటర్ కు వచ్చిన మహిళల సమస్య పరిష్కారానికి కృషి చేసి వారిని రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు సఖి సెంటర్ కు వచ్చే బాధితులకు అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని, వివిధ కేసులలో అవసరమైన సందర్భంలో న్యాయ సలహా సైతం అందించాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని లో ఒక మహిళను, ఆమె పిల్లలను 3 సంవత్సరాల పాటు అక్రమంగా నిర్బంధించిన మెస్త్రీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గోదావరిఖని ఏసిపి ని ఆదేశించారు.ప్రస్తుతం ప్రతినెల దాదాపు 20 మంది మహిళలు సఖి సెంటర్ ను ఆశ్రయిస్తున్నారని , గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ సఖీ సెంటర్ ద్వారా అందించే సేవల గురించి ప్రచారం కల్పించి , సఖి సెంటర్ కు వచ్చే బాధితుల సంఖ్య పెంచాలని కలెక్టర్ అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు



- శ్రీ పశు పతినాథ్ స్వామి దేవాలయం వల్భాపూర్

**జనసముద్రం న్యూస్ మే 22 ఎల్కతుర్తి మండలం**

శ్రీ పశుపతినాథ్ స్వామి దేవాలయం (శివాలయం) వల్భాపూర్ గ్రామంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి పంచామృత సహిత రుద్రాభిషేక కార్యక్రమాలు ఆంజనేయ స్వామి కి అభిషేక అర్చన కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించామని ఆలయ అర్చకులు దూప దీప నైవేద్య సంఘం హన్మకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో శివాలయ కమిటి చైర్మెన్ గంజి భావనారుషి, కొడం రమేష్, ఆడెపు కాపీవర్ధన్, భాష బత్తిని మల్లయ్య, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

## తాండూర్ నిరుద్యోగ యువతకు గోల్డెన్ ఛాన్స్

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆద్వర్యంలో మెగా జాబ్ మేళా
- 50 కంపెనీలలో 10 వేల ఉద్యోగలకు ఇంటర్వ్యూ లు
- ఉద్యోగానికి ఎంపిక కాని వారికి ఉచిత ఆఫర్




**జనసముద్రం వార్తలు ప్రతినిధి తాండూరు మే23**

వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతకు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి గోల్డెన్ ఛాన్స్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు.ఈనెల 29 న తాండుర్ పట్టణం లోని వినాయక కన్వెన్షన్ లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ప్రకటించారు.తెలంగాణ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఉపాధి కల్పన మరియు మార్కెటింగ్ మిషన్ (ఈజీఎంఎం) ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఉద్యోగ మేళా లో మార్కెటింగ్,అమ్మకాలు, ఫార్మసీ,నర్సింగ్,రియల్ ఎస్టేట్, ఐటి,బ్యాంకింగ్,సెక్యూరిటీతో పాటు తధితర రంగాల్లో 50 ప్రైవేట్ కంపెనీలో దాదాపు 10000 ఖాళీలకు ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.10 - పిజి పాస్,18-55 సంవత్సరాల వయసు గల యువతి యువకులు విద్యార్హత సర్టిఫికేట్ లతో ఉద్యోగ మేళాలో పాల్గోని ఉద్యోగావకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.జాబ్ మేళాలో ఉద్యోగం పొందని వారికి కూడా ఉచితంగా 3నెలలు వసతితో పాటు బోజన సౌకార్యంతో శిక్షణ ఇప్పించి ఉద్యోగం కూడా ఇప్పిస్తామని స్పష్టం చేశారు.

## నంబాల కేశవరావు, నవీన్ ఎన్కౌంటర్లపై విచారణ జరిపించాలి.



**జనసముద్రం వార్త మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి మే25**

ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి డిమాండ్ .సిపిఐ(మావోయిస్టు) పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు, జంగ్ పత్రిక సంపాదకులు నవీన్ తో పాటు మరో 25 మంది చత్తీస్ ఘడ్, నారాయణ పూర్, అబూజ్ మడ్ ఎన్కౌంటర్లో హతమైనట్లు జరుగుతున్న ప్రచారంలో దేశంలోని మేదావులు, హక్కుల నేతలు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్న క్రమంలో ముమ్మాటికీ ఇవి భూటకపు ఎన్కౌంటర్లతో జరిగిన రాజకీయ హత్యలేనని ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి స్పష్టం చేశారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నంబాల కేశవరావు మృతిపై దేశ ప్రధాని నరేంద్రమోడీ మావోయిస్టులపై సాదించిన అతిపెద్ద విజయంగా కీర్తించడాన్ని ఖండించారు. పహల్గాం దాడికి పాల్పపడిన ఉగ్రవాదులకు, మధ్యభారత దేశంలో గత 16 నెలలుగా వందలాదిమంది ఆదివాసులను పొట్టన పెట్టుకున్న వారికి తేడా ఏమిటో? దేశాన్ని ఏలుతున్న పాలకులకే తెలియాలని అన్నారు. ఈదేశ పౌరులైన ఆదివాసులను పరాయి దేశ దురాక్రమణ దారులపై జరుపుతున్నట్లు వరుస దాడులతో జీవించే హక్కును కాలరాయడం అప్రజాస్వామికం. అమానుషం అన్నారు. అటవీ, ఆదివాసి హక్కుల రక్షణ కొరకు పోరాడుతున్న మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్దమని పలుమార్లు ప్రకటించినప్పటికి, ఆపరేషన్ కగార్ పేరుతో హత్యాకాండ వైపే మొగ్గుచూపడాన్ని దేశంలోని ఇంకా నోరు విప్పని మేదావులు, బుద్దిజీవులు, రాజకీయ పార్టీలు, హక్కుల నేతలు, అభ్యుదయ, భారత రాజ్యాంగ పరిరక్షణ అంబేద్కరిస్టులు వెంటనే స్పందించి, ఖండించాలని కోరారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే ఎత్తివేసి, శాంతి చర్చలకు డిమాండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. మధ్య భారతదేశ ఆదివాసి ప్రజల మనుగడనను, అడవిలోని జీవరాశులను, పర్యావరణాన్ని దెబ్బతీసే కుట్రపూరితమైన చర్యలను సంఘటితంగా ఎదుర్కనవలసిన అవసరం నేడు సామాజిక బాధ్యత కలిగిన ప్రతిపౌరుడిపై ఉన్నదని పేర్కొన్నారు.

## చిల్ల గుంపు గ్రామంలో



- చిన్నారిని ఆశీర్వదించిన తాటి.

**జన సముద్రం న్యూస్ మే 22 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

దమ్మపేట మండలం చిల్లగుంపు గ్రామంలో దమ్మపేట మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు గారి సోదరుడు కొయ్యల నాగరాజు- పావని దంపతుల కుమార్తె "చి"ప్రణీత పుష్పాలంకరణవేడుక కుటుంబ సభ్యులు నిర్వహించారు. అశ్వారావుపేట పూర్వ శాసనసభ్యులు మాజీ ట్రైకర్ చైర్మన్ శ్రీ తాటి వెంకటేశ్వర్లుఈరోజు ఆ చిరంజీవినివాసానికి వెళ్లిచిన్నారిని ఆశీర్వదించి "చి"ప్రణీతకునూతన వస్త్రాలను అందజేసి శుభాశీస్సులు తెలిపారు.

## భద్రాచలంతహసీల్దార్ గా శ్రీజగదీశ్వర ప్రసాద్



**జన సముద్రం న్యూస్ మే 22 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

తహసీల్దార్గా పనిచేస్తూ భద్రాచలంలో రామాలయం నిర్మించిన భక్త రామదాసు గారు బాధ్యతలు నిర్వర్తించిన దివ్య క్షేత్రం భద్రాద్రిలో అత్యంత ప్రాధాన్యమైన తాసిల్దార్ పదవిలో నియమించబడిన శ్రీ జగదీశ్వర ప్రసాద్ శ్రీ రామభక్త హను మాన్ జయంతి నాడు భద్రాచలం తహసీల్దారుగా పదవి బాధ్యతలు స్వీకరించడం శుభ పరిణామం, శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి శుభాశీస్సులతో శ్రీ జగదీశ్వరప్రసాద్ భద్రాద్రి అభివృద్ధికి కృషి చేయాలని స్థానిక ప్రజలు,భక్తులు కోరుతున్నారు.

## దేశం కోసం మనం భారత సైన్యంతో మనం

- రేపు తాండూరు పట్టణంలో భారీ తిరంగా ర్యాలి

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే23)**

భారత సైన్యం దిగ్విజయంగా పూర్తి చేసిన"ఆపరేషన్ సింధూర్" కి మద్దతుగా శనివారం నాడు సాయంత్రం 4 గంటలకి పెద్దేముల్ మండల కేంద్రం లో భారత సైన్యము కి మద్దతుగా మేము సైతం మీ వెనకాల ఉన్నాం అని తెలియజేయడానికి భారీ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంద ని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పకుండా పాల్గొనాలని తాండూర్ తిరంగ అభియాన్ కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసారు.

## కళాధర్ రాజు" కు కన్నీటి వీడ్కోలు పలికిన శిష్యులు.





- పి.ఇ.టి. అంతిమయాత్రలో పాల్గొన్న జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు.

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 22 మే**

రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కళాధర్ రాజ్ నిన్న హైదరాబాదులో తన కుమారిని వద్ద అనారోగ్యంతో మృతి చెందగా తన స్వగ్రామం హుజురాబాద్ మండలం చెల్పూర్ కి తీసుకురాగా ఆయన తయారు చేసిన శిష్యులు ఘన నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు.ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు మాట్లాడుతూ జమ్మికుంట బాయ్స్ హై స్కూల్లో ఉద్యోగం చేపట్టిన నుండి మాలాంటి వందలాదిమంది క్రీడాకారులను తయారు చేసి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పతకాలు సాధించి ఈ ప్రాంతానికి క్రీడారంగంలో విశేష ఖ్యాతిని తీసుకు రావడమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులగా, రాజకీయ నాయకులుగా తయారు చేసిన ఘనత కళాధర్ రాజ్ కే దక్కుతుందన్నారు. ఆయన మరణం మా కుటుంబాలలో విషాదాన్ని వినిపిందన్నారు.అంతిమయాత్ర కార్యక్రమంలో సీనియర్ జాతీయ క్రీడాకారులు మార్కండేయ, రాజబాబు, సంపత్, అశోక్, కుమార్, ప్రభు, బిక్షపతి, శ్రీనివాస్ , రఘు, మాధవ రెడ్డి, విక్రమ్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి.

- ఇండ్ల కేటాయింపులో అధికారపార్టీ నాయకుల జోక్యాన్ని నివారించాలి
- గౌని ఐలయ్య,మండల వెంకన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 22

మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ పథకాలలో పారదర్శకతను, ప్రమాణాలను పాటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంటుందని,ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రజాప్రతినిధుల, అధికార పార్టీ నేతల జోక్యాన్ని నివారించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జరుగుతున్న అవినీతి అవకతవకలను అరికట్టాలని కోరుతూ మహబూబాబాద్ కలక్టర్ కార్యాలయం ముందు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ రేవంత రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రాతిపదికగా నిరుపేదలకు ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ఆమోదం తో కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగాన్ని నామినల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా చేసే ఎంపిక ప్రక్రియను రద్దు చేయాలన్నారు. ప్రజాపాలన పేరుతో అమలు చేస్తున్న పక్షపాత ఏకపక్ష విధానాలకు స్వస్తి పలకాలని,ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దు చేసి ఇండ్ల ఎంపిక బాధ్యతను అధికారులకు అప్పగించాలని , పదేళ్ళ టిఆరెస్ పాలన అవినీతి అక్రమాలతో సాగిందని, తాము అధికారంలోకి



వస్తే పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తామని హామీయిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి గత ప్రభుత్వాలను తలదన్నే విధంగా ఏక పక్షంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ యిండ్లు యిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ స్వంత పథకంగా మార్చివేసిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను వేసి ఎలాంటి ప్రమాణాలు, పద్ధతులు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఇండ్ల కేటాయింపులు చేస్తున్నారని, సమగ్ర ఇటింటి కుటుంబ సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి పేర్లను పంచాయతీ గ్రామ సభలలో చదివి ఆ లిస్టులను ఆన్లైన్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సర్వే ప్రకారం నిరు పేదలైన వారికి ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించకుండా గుట్టు చప్పుడు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పేర్లు రాయించుకొని ఎమ్మెల్యే, ఇన్ చార్జ్ మంత్రుల సిఫారసులతో లిస్టు ఫైనల్ చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే నియోజక వర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారుల లిస్టు ఫైనల్ అయిందని, 2వ, 3వ దశ లిస్టులు కూడా ఫైనల్ అవుతున్నాయని రాష్ట్ర మంత్రులు ప్రకటిస్తున్నారని అన్నారు. కోరారు. ఈధర్నాలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భారీగా అవినీతి, అశ్రిత పక్షపాతం చోటు చేసు కొంటున్నాయని అన్నారు. గతంలో టీఆరెస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను ఎమ్మెల్యేల ద్వారా కేటాయింపులు చేయటంపై పెద్ద ఎత్తున విమర్శలు, వ్యతిరేక రావటం, కోర్టుకూడా జోక్యం చేసుకోవటంతో వెనక్కి తగ్గి లాటరీ పద్దతిలో ఇండ్లను ఎంపిక చేసే విధంగా జీవో నెంబర్ 12ను తీసుకొచ్చిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఆ పద్దతిని కూడా పాటించకుండా ఇష్టాను సారంగా, ఏకపక్షంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు పాల్పడుతున్నదని ఆరోపించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా అవకాశం యివ్వకుండా ఇన్ చార్జ్ మంత్రి ఆమోదంతోనే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలని నిబందన పెట్టిందని,ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వ పథకంగా కాకుండా పూర్తిగా కాంగ్రెస్ పార్టీ స్వంత పథకంగా అమలు చేసుకోవటానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకొంటున్నదని విమర్శించారు. న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈధర్నాలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర, జిల్లా నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ, నందగిరి వెంకటేశ్వర్లు, ఊకె పద్మ,జడ సత్యనారాయణ,హలావత్ లింగ్యా, గుజ్జు దేవేందర్, శివారపు శ్రీధర్,గుగులోత్ సక్రు,బట్టు చైతన్య,గజ్జి లింగన్న తిరుపతమ్మ,యాకన్న,నేతకాని రాకేశ్,మాదంశెట్టి నాగేశ్వరరావు, బోనగిరి మధు, సామ పాపయ్య పర్వత కోటేష్ తెలబోయిన లక్ష్మయ్య ఎండి జబ్బార్ తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం పార్టీ నాయకత్వం కలెక్టర్ కలిసి వినతి పత్రం సమర్పించారు.

## కాకతీయ యు పి ఎస్ ఎస్ పాఠశాలను మూసివేయాలి. -విద్యార్థి సంఘ నాయకులు గట్టు సాయిరాం



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 22 జమ్మికుంట

జమ్మికుంట పట్టణం లోనీ పర్మిషన్ లేకుండా నడుస్తున్న కాకతీయ యూపీఎస్ఎస్ పాఠశాలను వెంటనే మూసివేయాలని విద్యార్థి సంఘం నాయకులు గట్టు సాయిరాం అన్నారు. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ ఇప్పటి వరకు స్పందించని విద్యాశాఖ అధికారులు ఇప్పటి వరకు ఆ యొక్క పాఠశాలకు కనీసం స్కూల్ బోర్డులు లేవు ..అంతే కాకుండా పాఠశాల తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నియమ నిబంధనకు విరుద్ధంగా ఉన్న కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం జమ్మికుంట ప్రజానీకానికి చర్చనీయాంశంగా మారింది అని, అలాగే ఒక పాఠశాల పేరు పెట్టి దానిపైన మరో పాఠశాల నడిపించడం ఎలా సాధ్యమవుతుందో తెలియడం లేదు .దీనికి సహకరిస్తున్నటువంటి డీఈఓ ని వెంటనే విధుల నుంచి తొలగించి ఆ యొక్క పాఠశాలను సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ గారిని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లాను ముందంజలో ఉంచాలి





- జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్.

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే.22

మహబూబాబాద్, జిల్లా ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ బి రవి రాథోడ్ , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, ప్రోగ్రామ్ ఆఫీసర్స్, ఎపిడమిక్ టీం తో రాబోయే వర్షాకాలంలో తీసుకోవలసిన ముందు జాగ్రత్తల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారి మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా మండల పరిధిలో ఎపిడమిక్ టీమ్ లను ఏర్పాటు చేసుకోవాలని, ముందస్తుగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని, మూడు నెలల ముందు మందులు తెప్పించుకోవాలని, స్టాఫ్ అంతా సన్నద్ధంగా ఉండాలని అన్నారు. జాతీయ కార్యక్రమాలు మెటర్నల్ చైల్డ్ హెల్త్, విస్తృత వ్యాధి నిరోధక టీకాలు, సమీక్షిస్తూ జిల్లాలో డెలివరీ పాయింట్స్ ఏర్పాటు చేయాలని, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, సి సెక్షన్ రేట్ తగ్గించాలని, వర్షాకాలంలో వచ్చు వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా వ్యాధులు రాకుండా ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలలో ప్రజల భాగస్వామ్యం పెంపొందించాలని పేర్కొన్నారు. ఆయుష్ డిస్పెన్సరీ వైద్యాధికారులు,ఫార్మసిస్టులు, స్టాఫ్ తో సమీక్షించి మాట్లాడుతూ, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆయుష్ డిస్పెన్సరీ స్టాఫ్ అందరు కూడా సమయపాలన పాటించాలని ఆయుష్ మందులను కూడా పంపిణీ చేస్తూ, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ డి ఎం హెచ్ ఓలు డాక్టర్ ప్రమీల, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె.వి.రాజు,పురుషోత్తం, శారద, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, శ్రీరామ్,సిసి అనిల్, హెచ్ వో లు లోకియా, స్వామి, డిపిఓ నీలోహన, డి డి ఎం రాజ్ కుమార్, ఎపిడి మాలోజిస్ట్ రవి,సపోర్టింగ్ స్టాఫ్ అందరు కూడా పాల్గొన్నారు.

## బంధువుల పెళ్లికి వెళ్లి తిరిగి వెళుతూ ఇల్లు చేరుకునే లోపే మృత్యువాత పడ్డ భార్య తీవ్రగాయాలతో భర్త



ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ మే 22

బంధువుల ఇంట్లో పెండ్లి ఎంతో ఆనందంతో భార్యాభర్తలు ఇద్దరు పెళ్లికి హాజరయ్యారు. అందరి బంధువులతో సంతోషంగా గడిపి ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యారు. ఇంకొక అరగంట లో ఇంటికి చేరే సమయంలో ఆ భార్యను మృత్యువు ఆవహించింది. దండేపల్లి మండలంలో వెంకటాపూర్ గ్రామంలో విషాదఛాయలు చోటుచేసుకున్నాయి. వారి కుటుంబం శ్లోకసంద్రంలో కన్నీరు మున్నీరయ్యారు. వివరాల్లోకి వెళితే. బుధవారం రాత్రి అనగా తేదీ 21.05.2025 రోజున దండేపల్లి మండలం లోని వెంకటా పూర్ గ్రామానికి చెందిన శనిగారపు జగన్ మరియు అతని భార్య శనిగారపు సునీత భార్యాభర్తలిద్దరూ బైక్ పై కడెం మండలం లోని లింగాపూర్ గ్రామంలో గల బందువుల పెళ్లికి వెళ్లి తిరిగి ఇంటికి వెళుతుండగా బుధవారం రాత్రి అందాజ 8.30 గంటల సమయం, ప్రాంతం జన్నారం మండలం, మహమ్మదాబాద్ గ్రామ సమీపంలోకి వచ్చేసరికి గాలి వాన కారణంగా రోడ్డు పక్కన గల చెట్టు వీరిపై పడటం తో సునీత కు తలకు గాయం, ఆమె భర్త జగన్ కి కాలుకు గాయలు కాగా వారి బంధువులు చికిత్స నిమిత్తం ఆటో లో లక్షెట్టిపేట్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్లు సునీత ను పరీక్షించి చనిపోయినట్లు తెలిపగా జగన్ కి ప్రథమ చికిత్స అనంతరం కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం గురించి మంచిర్యాల ప్రభుత్వాసుపత్రి కి తరలించారు అని సునీత యొక్క తండ్రి చెవుల మద్ది శంకరయ్య ఆర్ /ఓ దండేపల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జన్నారం ఎస్ ఐ రాజ వర్ధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## ముున్సిపల్ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

- దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు

యాదాద్రి భువనగిరి జిల్లా (మే.22) జనసముద్రం న్యూస్



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని,ట్రెజరీ ద్వారా కాకుండా నేరుగా జనరల్ ఫండ్ నుంచే ఇవ్వాలని అన్నారు. ఏండ్ల తరబడిగా మున్సిపల్ కార్మికులుగా పనిచేస్తున్న ప్రజల ఆరోగ్య బారిన పడకుండా కార్మికుల ఆరోగ్యాలు ప్రాణంగా పెట్టి భువనగిరి పట్టణాన్ని సుందరవందరంగా శుభ్రపరుస్తూ మున్సిపాలిటీకి గ్రేటర్ వన్ గా అధికారులు బహుమతులు పొందుతున్నారు. కానీ కార్మికులకు మాత్రం ప్రతి నెల వేతనాలు అందించడంలో విఫలమవుతున్నారు. మన తెలుగు రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్లో ప్రతినెల వేతనం 21000 రూపాయలు ప్రతి కార్మికునికి చెల్లిస్తున్నారు. తెలంగాణలో కూడా చెల్లించాలి. కార్మికుల దుస్తులు ఇచ్చి సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు బట్టల టైలర్ కుట్టు ఇవ్వలేదు. అదేవిధంగా కార్మికులు శుభ్రం చేసుకోవడానికి డెటాల్ సబ్బులు,నూనెలు,రక్షణగా చెప్పులు,రైన్ కోట్లు,టార్చ్ లైట్లు,పనిముట్లు సామాన్లు ఇవ్వాలని కలెక్టర్ కి వివరించడం జరిగింది. కార్మికుడు పనిచేస్తున్న సందర్భంలో సహజ మరణం గాని,ఆక్సిడెంట్ మరణం గాని మరణించినచో వారికి ఇన్సూరెన్స్ వర్తించేలా 30 లక్షల రూపాయలు ఇవ్వాలని,ప్రతి కార్మికుడు రిటైర్మెంట్ మాత్రం ఉన్నది కానీ,వారికి గ్రాడ్యుటి ఇతర పెన్షన్లు ఇవ్వట్లేదు. ఇప్పటికైనా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినందుకు ఎంతో ఆశతో కార్మికులు వారి సమస్యలను పరిష్కరిస్తారని ఎదురుచూస్తున్నారు. కమిషనర్ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి. లేని యెడల నిరసనలు,సమ్మెలకు పోవలసి వస్తుందని మున్సిపల్ అధ్యక్షులు మాయ కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఊదరి రామచందర్,ఆడెపు వెంకటేష్,సల్ల రాజయ్య, స్వామి, శ్రీకాంత్ శర్మ, కొండమడుగు యాదమ్మ, శాంతమ్మ, లక్ష్మీ, కిష్టమ్మ, శ్యామల, సునీత, మున్సిపల్ కార్మికులందరూ పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలకు హాజరై చిరంజీవిని ఆశీర్వదించిన

- బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 22



మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కంచర్ల గూడెం గ్రామానికి చెందిన బానోతు గోపి లాల్ – అఖిల దంపతుల కుమారుడు తనీష్ కుమార్ పుట్టినరోజు వేడుకలకు హాజరై చిరంజీవిని ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు రవి నాయక్ కార్యక్రమం లో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బానోత్ రమేష్, బి ఆర్ ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ రాము, సీతారాం,యూత్ నాయకులు బానోత్ నరేష్,బానోత్ గణేష్,మాలోత్ గణేష్, రామకృష్ణ, సాగర్, రామా, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు

## మహిళల భాగస్వామ్యంతో తెలంగాణ ఉమెన్ ఫర్ ట్రీస్




జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 22// హుజురాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ ఉమెన్ ఫర్ ట్రీస్' కార్యక్రమంలో భాగంగా, హుజూరాబాద్ పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. గురువారం పురపాలక సంఘ కమిషనర్ కెంసారపు సమ్మయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని ఇప్పల్ నర్సింగాపూర్, కేసీ క్యాంపు, దమ్మక్కపేట ఏరియాలలో మొక్కలు నాటడానికి అనువైన స్థలాలను గుర్తించి, సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ, పురపాలక సంఘం పరిధిలోని మహిళా సంఘాల సభ్యులందరూ ఈ స్థలాల్లో వర్షాకాలంలో మొక్కలను నాటి, జియో ట్యాగ్ ద్వారా వాటిని తప్పనిసరిగా రెండు సంవత్సరాల పాటు సంరక్షించాలని సూచించారు. మొక్కలు సక్రమంగా పెరిగేలా మహిళలు పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ జి. సాంబరాజు, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జె. శ్రీకాంత్, ఎండీ. రషీద్, వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు, మెప్మా ఏడీఎంసీ మల్లీశ్వరి, సీఎల్ఆర్పీలు రమాదేవి, స్వరూప, ఆర్పీలు, పట్టణ పరిధిలోని మహిళా సంఘాల నుండి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు, మహిళల భాగస్వామ్యంతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మున్సిపాలిటీ లక్ష్యంగా పెట్టుకుంది.

## ఎస్సీ వర్గీకరణ అమలు ద్వారా ప్రభుత్వ ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ ఉద్యోగాలలో అవకాశం కల్పించాలి



- ఎం ఎస్ పి జాతీయ నాయకులు, జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ మాదిగ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 22

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక 26వ వార్డు మందకొమరమ్మ నగర్ కాలనీలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది, ఈ సమావేశానికి ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ వీరయ్య మాదిగ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన ప్రకారం ఎస్సీ వర్గీకరణ ద్వారా జిల్లాల్లో అన్ని విభాగాలలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో మాదిగ మాదిగ ఉపకులాలకు కేటాయించిన రోస్టర్ పాయింట్ వారి వారి శాతం ద్వారా ఖాళీగా ఉన్న పోస్టులలో ప్రభుత్వం కల్పించిన రోల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయగలరని డిమాండ్ చేశారు జిల్లాలో ఎందరో నిరుద్యోగులు అయినా మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం జరగాలంటే వారి కుటుంబాలు బాగుపడాలంటే ప్రస్తుతం జిల్లాలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులకు పదోన్నతులలో ఈ పద్ధతిని అమలుపరచాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పొ లపాక ప్రవీణ్, వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చలగోల వెంకన్న ,ఎమ్మెస్ పి జిల్లా ప్రచార కార్యదర్శి కందిపాటి బిక్షపతి, వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, ఎమ్మార్పీఎస్ కేసంద్రం మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు, కొరివి మండల అధ్యక్షుడు ప్రశాంత్, ఎం ఎస్ పి మహిళా జిల్లా అధికార ప్రతినిధి బోడ సుమిత్ర, ఎమ్మెస్ పి మహిళ జిల్లా సీనియర్ నాయకురాలు రామరాజు పద్మ, భూక్యకైక, ఇరుగు వెంకటమ్మ, ఎంఎస్పీ జిల్లా నాయకులు రావుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు,

# జూన్ 1న మాచర్లలో "స్వరనీరాజనం" కార్యక్రమం.

- డా" ఎస్పీ బాలసుబ్రమణ్యం కళాపరిషత్ కమిటీ మాచర్ల వారి ఆధ్వర్యంలో తెలుగు సినిమా పాటల పోటీలు.
- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా బ్రోచర్ ఆవిష్కరణ.
- ముఖ్యఅతిథిగా పాల్గొననున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.

**జనసముద్రం న్యూస్, మాచర్ల, మే 22.**
మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలో, గాన గంధర్వుడు డాక్టర్ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం 79 వ జయంతిని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ప్రప్రధంగా నిర్వహిస్తున్న తెలుగు సినిమా పాటల పోటీలు ది.01.06.2025. సాయంత్రం 7" గంటలకు, మాచర్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్న, మానుకొండ కళ్యాణమండపంలో ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను బుధవారం రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరవుతారని తెలియజేశారు. ఈ తెలుగు సినిమా పాటల పోటీల కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మున్సిపల్ చైర్మన్ మదర్ సాహెబ్, తాహసిల్దార్ బి.కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు, నందిగామ మున్సిపల్ కమిషనర్ ఏలూరీ వెంకట రమణబాబు, మాచర్ల సి.ఐ ప్రభాకర్ రావు, కె.సి.పి జనరల్ మేనేజర్ వి. వెంకట రమణ, ప్రముఖ వ్యాపారవేత్త గుంటుపల్లి వెంకట గాంధీ, నూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్, జున్నా శ్రీనివాసరెడ్డి అలాగే ప్రత్యేక ఆహ్వానితులుగా సీనియర్ జర్నలిస్ట్ విద్యాధరణి మురళిధరరాజు, మరియు సీనియర్ జర్నలిస్ట్ డి.వి.ఆర్.కే భువన్ హాజరవుతారని తెలియజేశారు. ఈ పాటల పోటీలలో గెలుపొందిన వారికి, మొదటి బహుమతిగా 10000/- రెండవ బహుమతిగా 7000/- మూడవ బహుమతిగా 5000/- నాలుగవ బహుమతిగా 4000/- ఐదవ బహుమతిగా 3000/- రూపాయలు ప్రైజ్ మనీని కేటాయించబడినదని తెలిపారు. అలాగే ఈ పోటీలకు ఎంపికైన మరో 20 మందికి 1000/- రూపాయలు కన్సిలేషన్ బహుమతులుగా అందజేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ ముటుకుల కమలహాసన్ రావు, అధ్యక్షులుగా కొత్త మాసు శ్రీరామమూర్తి, బాహటం శేషగిరిరాజు, ఎర్రగుడి రామచంద్రారెడ్డి, షేక్ చిన్న లాలు సాహెబ్, గౌరవ సలహాదారులుగా డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ కె.పి చారి, పల్నాడు మరియు ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పఠాన్ నాగూరువలి,కృష్ణవేణి మరియు ఎస్.వి.ఆర్ కళాశాల ప్రిన్సిపల్ ఎనమదల వెంకటరామయ్య,ఎం.బీ.ఎస్. కోటేశ్వరరావు, చుండూరు వెంకటేశ్వర్లు, పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయ సలహాదారులుగా లయన్ కుర్రి సాయి మార్కొండరెడ్డి, గంగుల శ్రీనివాసరావు, పేరువాల అనిల్ కుమార్, పాల్గొంటారని తెలిపారు. అలాగే వ్యాఖ్యతలుగా పత్తి గొడుగు వెంకట నరసరాజు, సాయి మార్కొండ రెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, కార్యక్రమాన్ని నిర్వహించేదరని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శిగా మాగులూరి రాంబాబు, కోశాధికారిగా పఠాన్ జాన్ ఖాన్, జాయింట్ సెక్రటరీ పులుసు శ్రీనివాస రెడ్డి, ఆర్గనైజర్ సెక్రటరీ ఓరుగంటి చెన్నకేశవరావు, మరియు కార్యవర్గ సభ్యులుగా కాశీబోయిన శంకర్, గట్ల కోటిరెడ్డి, ఇల్లూరి పుల్లారెడ్డి, షేక్ జానీ (పల్నాడు టివి). ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 9505453457, 9573786029, 9866537346. నెంబర్లకు సంప్రదించగలరనీ కమిటీ సభ్యులు తెలిపారు.

## సకాలంలో రైతులకు రుణాలు మంజూరు చేయాలి రైతు సంఘం నాయకులు



**లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ మే 22**
లక్కిరెడ్డిపల్లి మండల అర్హులైన అర్హులైన రైతులకు రుణాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి, రైతు సంఘం రాయచోటి నియోజకవర్గ అధ్యక్షులు వడ్లమూడి హరినాధ నాయుడు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ తో కలిసి అర్హులైన రైతులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సన్న కారు చిన్న కారు రైతులు కౌలు రైతులు అనేక ఆర్థిక ఇబ్బందులతో వేసిన పంటలకు గిట్టుబాటు రాక పంటలు చేతికి రాక కష్టాలలో ఉన్న రైతులకు బ్యాంకర్ల ద్వారా సకాలంలో రుణాలు మంజూరు మరియు రెన్యువల్ చేయడానికి బ్యాంకర్లు సహకరించాలని కోరారు.

## అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్)




- ప్రభుత్వ నిబంధనలు పాటించని కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి
- బుక్స్,యూనిఫామ్,పేర్లతో వసూళ్ళకు పాల్పడుతున్న నిద్రమత్తులో ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారులు.
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర

**కదిరి,జన సముద్రం న్యూస్, మే 22:-**
విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే బుక్స్, యూనిఫామ్,బెల్ట్ పేరుతో వేలాది ఫీజులు వసూలు చేస్తున్నారని వీటిని ఖండిస్తూ కదిరి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే బుక్స్, యూనిఫామ్,బెల్ట్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలతో వ్యాపారాలు జరుగుతున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. 2009 లో వచ్చిన విద్య హక్కు చట్టం ప్రకారం ఏ కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యా సంస్థల్లో పుస్తకాలు యూనిఫామ్ బెల్ట్ అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ,ఎవరు సరిగ్గా పాటించడం లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా నడుస్తున్న విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే జిల్లా విద్యాశాఖ అధికారి వారి కార్యాలయాన్ని ముట్టడించడానికి హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేష్ నాయక్, సాయికుమార్,సాయి ప్రదీప్, వంశి,రాజశేఖర్,తదితరు నాయకులు పాల్గొన్నారు..

## అభివృద్ధికి చిరునామా కూటమి ప్రభుత్వం..,

- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్

**అల్లూరి జిల్లా-రంపచోడవరం జిల్లా ఇంచార్జి, జన సముద్రం న్యూస్ తేది 22**
అధికారిక కార్యక్రమంలో భాగంగా రంపచోడవరం నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష విజయభాస్కర్ రంపచోడవరం నియోజకవర్గం లోని నాలుగు కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ మాట్లాడుతూ అభివృద్ధి కి చిరునామాగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలియ జేయటం జరిగింది గంగవరం మండలంనెల్లి పూడి, వై రామ వరం మండలంలో, చవిటి దిబ్బలు, రంపచోడవరం మండలం ఇర్లపల్లి లో, మారేడుమిల్లి లో ఒకటి, మొత్తం నాలుగు భవనాలు నిర్మాణాలు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటిడిఏ పి ఓ సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ ఏఎంసీ వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, అడబాల బాపిరాజు, వై నిరంజనీదేవి,





కుంజం బాపన్న దొర, సిద్ధా వెంకన్న దొర, చోటు, పండ బాబి, మైనారిటీ నాయకులు ఇబ్రహీం, సూర్యనారాయణ రాజు, మీరా, పెంటమ్మ, నాగు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పాపోలు శ్రీనివాసరావు, బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు మంగా రౌతు వీరబాబు, లక్ష్మి ,ప్రజా ప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## చింతూరు ఏజెన్సీ గ్రామాల్లో,, వెట్ మిక్సీ,, ఎక్కడివి అక్కడే వదిలేసిన గ్రామ రహదారి పనులు

- చిడుమూరు పంచాయతీ పాలగూడెం బీటీ రోడ్డును మొదలు పెట్టాలి చిడుమూరు సర్పంచ్ కాక అరుణకుమారిడిమాండ్

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది 22**
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలం చిడుమూరు గ్రామపంచాయతీలో గల పాలగూడెం గ్రామంలో సుమారుగా శంకుస్థాపన చేసి సంవత్సరం అయినా,, వెట్ మిక్సీ వేసి వదిలేశారు, పాలగూడెం గ్రామస్తులు సర్పంచ్ కి విషయం చెప్పగా చిడుమూరు సర్పంచ్ కాక అరుణకుమారి నేరుగా వెళ్లి ఆ రోడ్డును పరిశీలించడం జరిగింది. అలాగే ఈ రోడ్డు శంకుస్థాపన చేసి సంవత్సరమైన ఇంతవరకు మొదలుపెట్టలేదు ఇది ప్రభుత్వ యంత్రాంగం వైపల్యమా? లేక కాంట్రాక్టర్స్ వైపల్యమా అని సర్పంచ్ మాట్లాడ్డం జరిగింది. అలాగే పాలగుడెం గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వెట్ మిక్సి రాళ్లు పైకి లేచి ఉండడం వలన ద్విచక్ర వాహనాలు,ఆటోలు, తిరగడానికి వీలు లేకుండా ఉంది వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు, అలాగే అత్యవసర ప్రయాణం, ప్రమాదములు జరిగి నప్పుడు గర్భిణీ స్త్రీ ప్రసవ సమయం లో కూడ వెళ్లడానికి వీలు లేకుండా రహదారి గందరగోళంగా ఉండడం ప్రజలు ప్రయాణం చేయటం చాలా ఇబ్బందిగా ఉంది, వర్షాకాలం వస్తే చాలా ఇబ్బంది పడవలసి వస్తుందని సర్పంచ్ కి వివరించడం





జరిగింది. ఇప్పటికైనా స్పందించి ఈ రహదారిని మొదలుపెట్టాలని ప్రభుత్వ పెద్దలను చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికూడ స్పందించాలని చిరుమూరు సర్పంచ్ కాక అరుణకుమారి పత్రిక ప్రకటన ద్వారా సంబంధించిన అధికారులకూ తెలియ జేశారు. తక్షణమే పాలగూడెం రోడ్డునుపనులను మొదలుపెట్టి సంపూర్తి చేయాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఒంటిమిట్టలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ,మే 22:**
రెండు అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయానికి ఎదురుగా ఉన్న సంజీవ రాయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .వేకువజామునే అర్చకులు స్వామివారికి అభిషేకాలు చేసి సుందరంగా అలంకరించారు. దర్శనం కోసం భక్తులను



అనుమతించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు .ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు అర్చకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ,ఏలూరు డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు)






**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే 22**
, ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి స్టేషన్ పరదిలో , చింతలపూడి మండలం లోనీ ఎర్రగుంటపల్లి గ్రామమునకు చెందిన నాయుడు సత్యవతి వద్ద నుండి (5) లీటర్లు నాటు సారాయిను వీఆర్వో, గ్రామ మహిళ పోలీసు వారి సమక్షం లో స్వాధీన పరచుకొని, తదుపరి విచారణ లో ఆమె కి నాటు సారాయి సరఫరా చేసిన అదే గ్రామము నకు చెందిన గొలిసెట్టి రోజా , వద్ద నుండి (2) లీటర్ల నాటు సారాయి స్వాధీన పరచుకొని , వారిరువురు పై కేసు నమోదు చేయడమైనది!అలాగే ఈ రోజు చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి గ్రామము నుండి పాత నాటు సారాయి కేసులో నిందితురాలిగా ఉన్న నాయుడు సత్యవతి ను చింతలపూడి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 బంస్ చట్టం ప్రకారము హాజరు పరచగా, మెజిస్ట్రేట్ వారు బైండ్ ఓవర్ చేయడమైనది!అలాగే చింతలపూడి మండలంలోని రాఘవాపురం గ్రామము లోని బ్రాందీ షాపు ను అకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించినారు!ఈ కార్యక్రమంలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు , ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు అని చింతలపూడి సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

## "స్వరనీరాజనం" ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి



**జన సముద్రం న్యూస్ మాచర్ల, మే 22,**
మాచర్ల న్యూస్ః గాన గంధర్వుడు డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 79వ జయంతిని పురస్కరించుకొని జూన్ 1వ తేదీన ఎస్పీ బాలసుబ్రమణ్యం కళా పరిషత్ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణమండపంనందు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో జరిగే తెలుగు సినిమా పాటల పోటీల స్వరనీరాజనం ఆహ్వాన పత్రికను స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి టిడిపి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ బాలు పేరుతో కళాపరిషత్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.కళా పరిషత్ పేరుతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళా పరిషత్ అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామమూర్తి, ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్ ఖాన్, జాయింట్ సెక్రటరీ పులుసు శ్రీనివాస రెడ్డి,ఉపాధ్యక్షులు బాహాటం శేషగిరి రాజు,గట్ల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ముటుకుల కమలాసన్ నిర్వహించనున్నారు.

## శ్రీ హనుమాన్ శోభాయాత్ర కు స్వాగతం పలికిన ముస్లిం సోదరులు: మదనపల్లి




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 22 మే 25:-**
అన్నమయ్య జిల్లా, మదనపల్లి లో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న శ్రీ హనుమాన్ శోభాయాత్ర కు ముస్లిం సోదరులు స్వాగతం పలికారు మరియు పట్టణంలో ని బెంగళూరు బస్టాండ్ లో ముస్లిం సోదరులు స్టాల్ ఏర్పాటు చేసి తేనిటీ పనియాలు అందరికి అందజేసి దేశానికే ఆదర్శం గా నిలిచారు. కుల మత బేధం లేకుండా భారతీయులు అంతా ఒక్కటని నిరూపించిన ఘటన అని పలువురు కొనియాడారు.

# ఆపరేషన్ సింధూర్ లో ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ కి ఘన నివాళి





- లక్కిరెడ్డిపల్లి లో ఘనంగా తిరంగా యాత్ర కార్యక్రమం
- ముఖ్య అతిథిగా మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 22**
లక్కిరెడ్డిపల్లి మండలం ప్రజానికమంతా పార్టీలకతీతంగ దేశభక్తిని చాటుతూ, మహిళలు,పిల్లలు, అధికారులు రాజకీయ నాయకులు, ఉగ్రదాడిలో అమరులైన భారత జవాన్లను స్మరించుకుంటూ మురళి నాయక్ అమర హై, భారత్ మాతాకీ జై, జై జవాన్ జై,అంటూ జాతీయ మువ్వన్నెల జెండాలతో స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుండి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొని మూడు రోడ్లకూడలి వద్ద ఆపరేషన్ సింధూరిలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ కి ఘన నివాళులర్పించడం జరిగింది. టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఉన్న యువత చదువుతోపాటు దేశభక్తి కలిగి ఉండాలని సాఫ్ట్వేర్, లు,ఉపాధ్యాయులు, పోలీసులు, అనే కాకుండా దేశం పైన భక్తితో మిలటరీ లో కూడా చేరి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చాడు మురళి నాయక్ వంటి వారి ప్రాణ త్యాగం వృధాగా పోకూడదని ఒక్క మురళి నాయక పోతే భారతదేశంలో లక్షల మంది మురళి నాయకులు పుడతారని ఆయన తెలియజేశాడు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , మండల నాయకుడు యనమల మదన్మోహన్, మైనార్టీ నాయకుడు ఆరిఫ్, రాజంపేట డాక్టర్ సెల్ కార్యదర్శి ఎస్ఎండి సేపినాయక్, మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య యాదవ్ బాబుల్ రెడ్డి, ఎర్రం రెడ్డి, రామాంజనేయులు, వివేకానంద రెడ్డి, వెంకటరామరాజు, భాస్కర్ రెడ్డి, కావాలి ఆంజనేయులు, సుంకర వెంకటరమణ, కట్టమీద ఆంజనేయులు టీచర్ వీరాంజనేయులు, టీచర్ రామచంద్ర, రమణ, గంటా సుదర్శన్,మండల అధికారులు, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎమ్మార్వో చక్రి నాయక్, ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి, అంగన్వాడి సూపర్వైజర్ దాది, తులసమ్మ మరియు ప్రజలు,యువత విశేషంగా పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయస్వామి గుడిని ప్రారంభించిన మంత్రి



**చిన్నమండెం, జనసముద్రం న్యూస్ మే 22:-**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం చిన్నమండెం మండలం, వండాడి గ్రామం, ఉప్పరపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయస్వామి గుడిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ఆలయ మండపంలో మంత్రికి ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంత్రివర్యులు భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపానికి చేరుకున్న ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమానికి ముందు చిన్నమండెం మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై డప్పు వాయిద్యాలు, బాణాసంచా పేలుల్లతో మంత్రివర్యులకు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు.

## బంజరు భూములు బడా బాబుల పాలు



- అరుంధతీలుకు అందని బంజరు భూములు

**రైల్వే కోడూరు జన సముద్రం, న్యూస్ మే22**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు రెవెన్యూ గ్రామపంచాయతీ బెస్త పల్లె అరుంధతి వాడ ప్రభుత్వ భూములకు నోచుకోని పేద కుటుంబాలు నిలువెత్తు నిదర్శనం బంజరు భూములు బడాబాబుల పాలు పట్టించుకోని రెవెన్యూ అధికార యంత్రాంగం మాకు తిరుగులేదు అంటున్న కొందరు బడా బాబులు బడా బాబుల చెర నుండి బంజర భూములను పేదలకు ఇప్పించండి పెద్దఓరంపాడు అరుంధతివాడ బెస్త పల్లె అరుంధతివాడ గ్రామంలో ఏ ఒక్కరికి బంజరు భూమి నోచుకోని మందకృష్ణ మాదిగ వర్గీయులు మూకుమ్మడిగా మందకృష్ణ మాదిగ వర్గీయులంతా ఏకమై జాతీయ మందకృష్ణ మాదిగ అధిష్టానానికి ప్రత్యేక ఫిర్యాదులు చేస్తూ మందకృష్ణ మాదిగ ద్వారా పెద్దఓరంపాడు మాదిగల కు చెందవలసిన భూములను అగ్రవర్ణాలు ఆక్రమణను వెలుగులోకి తెచ్చుటకు జాతీయ నాయకులు మందకృష్ణ పెద్దఓరంపాడు ను సందర్శించే, రోజులు దగ్గరికొచ్చాయని అగ్రవర్ణాల వారికి రాష్ట్ర మందకృష్ణ మాదిగలు ప్రత్యేక ప్రకటన ద్వారా మందకృష్ణ జిల్లా వర్గాలు రాష్ట్ర వర్గాలు ఏకమయ్యే రోజులు దగ్గరకు వచ్చాయని బెస్తపల్లి అరుంధతి వాడ మాదిగ దండోరా కు భూమి చూపించకపోతే బంజరు భూమి చూపించకపోతే ప్రతి ఇంటికి బంజరు భూమి ఇవ్వకపోతే మండల రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మందకృష్ణ మాదిగ రాష్ట్ర నాయకులు ప్రత్యేక ప్రకటనలో తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి “ప్రజాదర్బార్”

- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 22:-**
జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాధర్బర్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం “ప్రజాదర్బార్” కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చే సమస్యలన్నీ ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలు స్వీకరించి వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

## వాయుపుత్ర మినరల్స్ అధినేత రమణారెడ్డి అన్నదానం హనుమాన్ జయంతి సందర్భంగా





**రైల్వే కోడూరు జన సముద్రం, న్యూస్ మే22**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ప్రపంచ ప్రసిద్ధి చెందిన ముగ్గు రాయి గనులు ఉన్న గ్రామం మంగంపేట వాస్తవ్యులు మంగంపేట కాపు పల్లె నివాసులు వాయుపుత్ర మినరల్స్ కంపెనీ అధినేత పారిశ్రామిక వ్యాపారవేత్త కౌవులూరు రమణారెడ్డి, పారిశ్రామిక వ్యాపారవేత్త గుత్తి రెడ్డి హరినాథ్ రెడ్డి, కౌలూరి నరసింహారెడ్డి, 22 ౦05- 2025న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేకమైన హనుమాన్ స్పెషల్ ప్రసాద భోజనాలను ఏర్పాటు చేశారు ఎంతోమంది వృద్ధ మహిళలు వృద్ధపురుషులు దివ్యాంగ మహిళలు దివ్యాంగ పురుషులు మరియు బాలురు మరియు బాలికలు మరియు బాటసారులు మరియు పాదచారులు ఎంతోమంది ఆకలి తీర్చుకున్నారు కౌవులూరి రమణారెడ్డి, గుత్తి రెడ్డి హరినాధ రెడ్డి, కౌవులూరి నర్సింహారెడ్డివారి కుటుంబానికి ముక్కోటి దేవతల ఆశీస్సులు జీవితకాలమంతయు ఉండాలని శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు కౌలూరి రమణారెడ్డి , గుత్తి రెడ్డి హరినాధ రెడ్డి, కౌవులూరి నరసింహారెడ్డి, వారికి ప్రత్యేకంగా ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా ఆశీర్వాదాలు ద్వారా ముక్కోటి దేవతల ద్వారా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## కదిరి నియోజక వర్గం రాయల్ పీపుల్స్ ఫ్రంట్ యూత్ కన్వీనర్ గా సుదర్శన్.

**కదిరి,జన సముద్రం న్యూస్, మే 22:-**
రాయల్ పీపుల్స్ ఫ్రంట్ కదిరి నియోజకవర్గం యూత్ వింగ్ కన్వీనర్ గా తలుపుల సుదర్శన్ రాయల్ ని రాయల్ పీపుల్స్ ఫ్రంట్ కేంద్ర కార్యాలయం నుంచి వ్యవస్థాపకులు తిరుమల శెట్టి రెడ్డి శేఖర్ రాయల్ నియమించడం జరిగింది. ధర్మ పరిరక్షణ కోసం బలిజల ఐక్యత కోసం బలిజ,బడుగు బలహీన వర్గాల న్యాయపరమైన హక్కుల కోసం విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయల పోరాట స్ఫూర్తికోసం కృషి చెయ్యాలని ఆంకాంక్షిస్తూ రాయలసీమ యూత్ కన్వీనర్ లక్ష్మణ కుటాల అభినందనలు తెలిపారు.



## మాసాపేట కడపరోడ్డులో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు





- ప్రత్యేక పూజలు మరియు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 22**
హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలిటీ మాసాపేట కడపరోడ్డులో లక్షుంబావి దగ్గర ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో హనమజ్జయంతి వేడకలు ఘనంగా నిర్వహించారు. కాగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వారందరికీ అన్నదానం చేశారు, రామనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రసాద్ బాబు గారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన ప్రసాద్ బాబు గారికి ఆలయ కమిటీ ఆత్మీయ స్వాగతం పలికి శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు.

## నల్లమాడలో హనుమాన్ జయంతి వేడుకలు



- ఆంజనేయ స్వామికి పాలాభిషేకం పూలమాలల వేసి ప్రత్యేక పూజలు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు

**నల్లమాడ,జన సముద్రం న్యూస్,మే 22:-**
నల్లమాడ మండలం పెద్దకొట్లపల్లి సమీపంలో గల ఆంజనేయస్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి జయంతి శుభ సందర్భంగా తెలుగుదేశం నాయకులు పాలాభిషేకం పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు జీవించాలని,చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,రాష్ట్రం అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉండాలని రాష్ట్రానికి పెట్టుబడులు రావాలని,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సుఖ సంతోషాలు నిండు నూరేళ్లు జీవించాలని ఆంజనేయునికి పాలాభిషేకం పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,కొట్లో మంజు రెడ్డి,అరవింద్ బాబు,కొండ్రెడ్డి బయా రెడ్డి,డైరెక్టర్ ఎన్ నరసింహులు,డి బాలిరెడ్డి, పాల అంజనమ్మ ఫ్యామిలీ, పూల రామయ్య,డీలర్ శివారెడ్డి,రవీందర్ నాయక్,పొరకల అభి, నరసింహులు,ఎం రవి కుమార్,వి మహేంద్ర నాయక్, సి చంద్ర,వి లక్ష్మీనారాయణ, బి కె మంజునాథ రెడ్డి,డి హనుమంత రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు







జనసముద్రం న్యూస్ భద్రాద్రి జిల్లా
మే 23/05/2025.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పరిధిలోగల పివి కాలనీ క్రాస్ రోడ్ నందు శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయము నందు ఆలయకమిటీ మెంబర్స్ పూజ సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినారు

ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ మెంబర్స్ చాలువా కప్పి ఘన స్వాగతం పలికారు అనంతరం పూజా పాల్గొన్నారు అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ
ఇనపాక నియోజకవర్గం ప్రజలు సుఖశాంతులతో ఉండాలని పంటలు బాగా పండాలని ఆలయానికి వచ్చిన భక్తులందరూ తీర్థప్రసాదాలు స్వీకరించి అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి కృపకు ప్రాప్తులుకావాలనిఎమ్మెల్యేకోరారుఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నియోజకవర్గ నాయకులుయూత్నాయకులుకార్యకర్తలుపాల్గొనడం జరిగింది

# వ్యవసాయ సహకార సంఘం ఆఫీసులో విత్తనాల పంపిణీ కార్యక్రమంలో రిబ్బన్ కట్ చేసి కార్యక్రమంలో పాల్గొన్న పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు

జనసముద్రం న్యూస్ భద్రాద్రి జిల్లా
మే22/05/2025.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లోని అశ్వాపురంలో రైతు సహకార సంఘం ఆఫీసు నందు పచ్చి రొట్ట జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగులు ఎమ్మెల్యే కి ఘన శాలువా కప్పి సత్కరించి ఘన స్వాగతం పలికారు అనంతరం ఆఫీసు నందు విత్తనాల కార్యక్రమాలు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వమని దేశంలోనే ఎక్కడా లేని విధంగా మన



తెలంగాణ రాష్ట్రంలోనే మన ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి రైతుల గురించి ఆలోచన చేసి రైతులకు మంచి మంచి పథకాలు పెట్టినారని అట్లాగే మన మంత్రులు మల్లు భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరావు పొంగిలేటి శ్రీనివాసరావు మరియు మిత్రులందరికీ ఆలోచన చేసి రైతుల పక్షవాతిగా పథకాలు పెడుతున్నారని



పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్ల ఈ కార్యక్రమంలో మాట్లాడినారు ఈ కార్యక్రమానికి రైతు సహకార సంఘం ADA తాతారావు గారు సొసైటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి అశ్వాపురం మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు అధ్యక్షుడు మహిళా నాయకులు కార్యకర్తలు రైతులు అధికారులు పాల్గొన్నారు

# యువతకు ఉపాధి కల్పన కోసం పి.ఎం.ఈ.జి.పి పథకం అమలు

## కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

జనసముద్రం న్యూస్ : మే 23
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి కల్పన, బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో కోరారు.

యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రధానమంత్రిఉపాధికల్పనపథకం(పి.ఎం.ఈ.జి.పి ), పేదలకు జీవిత బీమా కల్పించేందుకు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన (పి.ఎం.జే.జే.బీ.వై), ప్రమాద బీమా కల్పించేందుకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పి.ఎం.ఎస్.బీ.వై) పథకాలను అమలు చేస్తుందని అన్నారు.

పి.ఎం.ఈ.జి.పి పథకం దరఖాస్తు చేసుకోవాలంటే 18 సంవత్సరాలు వయస్సు,8వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, ఈ పథకం కింద తయారీ రంగం యూనిట్ స్థాపనకు 50 లక్షల, సేవారంగం యూనిట్స్ స్థాపనకు 20 లక్షల రూపాయలకు మించకుండా కొత్త వ్యాపారాలు ప్రారంభించేందుకు నూతన రుణాలు సబ్సిడీలు



అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

చిన్న మధ్య తరహా పరిశ్రమలు విస్తరణకు కూడా ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చని, ఆన్ లైన్ kviconline.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

18 నుంచి 50 సంవత్సరాలు గల వారు తప్పనిసరిగా పి.ఎం.జే.జే.బీ.వై జీవిత బీమా కలిగి ఉండాలని, బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని, 55 సంవత్సరాల వరకు ఈ పాలసీని డేటా పునరుద్ధరించుకోవచ్చని తెలిపారు.

పి.ఎం.జే.జే.బీ.వై క్రింద ఏటా 436 రూపాయల ప్రీమియం చెల్లిస్తే ఏ కారణం చేత మరణించినా 2 లక్షల రూపాయల బీమా అమలు అవుతుందని అన్నారు.

18 నుంచి 70 సంవత్సరాలు గల వారు తప్పనిసరిగా పి.ఎం.ఎస్.బీ.వై ప్రమాద బీమా కలిగి ఉండాలని, బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని, పి.ఎం.ఎస్.బీ.వై క్రింద ఏటా 20 రూపాయల బీమా చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణం లేదా శాశ్వత వైకల్యానికి 2 లక్షల రూపాయలు, పాక్షిక వైకల్యానికి లక్ష రూపాయల బీమా అమలు అవుతుందని అన్నారు.

ప్రజల ప్రయోజనార్థం అమలు చేస్తున్న పి.ఎం.ఈ.జి.పి,పి.ఎం.ఎస్.బీ.వై,పి.ఎం.జే.జే.బీ.వైవంటిపథకాలనుప్రజలుతప్పనిసరిగావినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


# శ్రీ హరిహర అక్కన్న మాదన్న దేవాలయం శ్రీ విష్ణు శ్రీ శివాలయం బ్రహ్మోత్సవాలు

## -పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(మే.23)జనసముద్రం న్యూస్

మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఉదేమర్రిలో శ్రీ హరిహర అక్కన్న మాదన్న దేవాలయం శ్రీ విష్ణు శ్రీ శివాలయం బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్.గురువారం



రోజున ఉదేమర్రిలో నెలకొన్న శ్రీ హరిహర అక్కన్న మాదన్న దేవాలయం,శ్రీ విష్ణు,శ్రీ శివాలయం బ్రహ్మోత్సవాలలో టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ,అర్చకులు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ మేరకు వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ స్వామివారి కృప నియోజకవర్గం అందరిపై ఉండాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరారు. ఈ కార్యక్రమంలో వజ్రేష్ యాదవ్ తో పాటు మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే శాసన మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉదేమర్రి నరసింహ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి తదితరులు,ఆలయ కమిటీ చైర్మన్,ఆడెప్ ఉమా మహేశ్వరీ,మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి,వెంకటేష్,జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేయాలి : సిపిఎం పార్టీ

జనసముద్రం న్యూస్, బూర్గంపాడు, మే 23.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని,ఇందిరమ్మ ఇల్లు పేదవాళ్ళు కి అందిస్తామని హామీ ఇచ్చారు, కానీ అవి సక్రమంగా బూర్గంపాడు మండలంలో జరగట్లేదని నిజమైన పేద వాళ్ళకి అందే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు, అధికారులు సక్రమంగా సర్వే చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపాడు మండలం కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆఫీస్ నందు పాపినేని సరోజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన పథకాలన్నీ అమలు కావటం లేదని ఆత్మీయ భరోసా 12000 ఈ మండలంలో ఒక్క సోంపల్లి గ్రామం పైలట్ ప్రాజెక్టు కింద, ఇస్తున్నారని, మిగతా 17 పంచాయతీ లోఎక్కడ కూడా ఆత్మీయ భరోసా, మహాలక్ష్మి,గ్యాస్ సబ్సిడీ, పింఛను 4000, వికలాంగులకు 6000 రాలేదని, రైతు భరోసా పూర్తిగా మాఫీ కాలేదని,

పండించిన వరి ధాన్యం ఇంకా పూర్తిగా ప్రభుత్వం కొనుగోలు చేయలేదని అకాల వర్షాలకి వరి ధాన్యం తడిసి ముద్దయి రైతులు ఆందోళన చెందుతున్నారని, రైతు పంట చేతికొచ్చి మూడు నెలలు అయినా




ప్రభుత్వం పూర్తిగా కొనలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, అబిదా, కనకం వెంకటేశ్వర్లు, గుంటక కృష్ణ, పాల్గొన్నారు.

# జి.హెచ్.ఎం.సి నిధులతో సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజి పనులను ప్రారంభించిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్ 23 మే

శ్రీ హనుమత జయంతిని పురస్కరించుకొని, గురువారం మల్కాజిగిరి నియోజకవర్గం, మల్కాజ్గిరి డివిజన్ పరిధిలోని భ్రమరాంబికానగర్, ఆనందబాగ్ అష్ట భుజా దేవి అమ్మవారి దేవాలయం వద్ద జి.హెచ్.ఎం.సి అధికారులు, స్థానికులతో కలిసి 59 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ శ్రవణ్.

ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రావణ్ మాట్లాడుతూ
ప్రత్యేక అనుమతులతో వాటర్ వర్క్స్ నుండి జి.హెచ్.ఎం.సి నుండి భూగర్భ డ్రైనేజ్ నిధులు తీసుకురావడం జరిగిందని అన్నారు.ఇందుకు సహకరించిన మాజీ కమీషనర్ ఇలాంబర్తికి శ్రవణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి ఏ.ఈ నవీన్, రమేష్ , కాలనీ వాసులు శ్రీనివాస్, సుధాకర్, అనంత్, నాని,నర్సింహా, రంగ నాథన్, లీలావతి, రవి,జైకృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

## –పాల్గొని అన్నప్రసాద వితరణ నిర్వహించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.23)

ఘట్కేసర్ మున్సిపాలిటీ బాలాజీ నగర్ లోని గీత మందిర్ లో హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని అన్నప్రసాద వితరణ నిర్వహించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ముందుగా హిందు బంధు మిత్రులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ గత 15 సంవత్సరాలనుండి ఇక్కడ భక్తులు హనుమాన్ మాల ధరించి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారని,అందులో నా వంతు కృషి గా 15 సంవత్సరాల నుండి అన్న ప్రసాదం వితరణ చేసే అవకాశంకలుగుతునందుకుచాలాసంతోషంగాఉందన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా వేల సంఖ్యలో భక్తులు ప్రజలు ఇక్కడికి వస్తారని తెలుపుతూ వారు అందరూ ఎల్లప్పుడూ శుక సంతోషాలతో ఉండలాని కోరారు.



ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వెంకట్ రెడ్డి, ఆలయ నిర్వహ కమిటీ సభ్యులు,హనుమాన్ మాల ధరించిన స్వాములు,వివిధ హోదాలో ఉన్న నాయకులు, భక్తులు,ప్రజలు,మీడియామిత్రులు,ప్రతీకమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి

మహిళపోలీస్స్టేషన్లోభాధ్యతలునిర్వహిస్తూ అనారోగ్యంతో ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ కె.తిరుమలరావు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ జె.క్రిష్ణ కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 7,99,000/- రూపాయల భద్రత ఎక్స్గ్రేసియా చెక్కు ను గురువారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ
శాఖపరంగాఎటువంటిసహాయసహకారాలుఅందించేందు



కైనపోలీస్అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# సొంత నిధులతో గుడి మరమ్మత్తులు మరియు ప్రహరీ గోడ నిర్మాణం మాధవరం కృష్ణారావు



జనసముద్రం న్యూస్,కూకట్పల్లి ప్రతినిధి,23

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ లోని అతి పురాతనమైన హనుమాన్ దేవాలయం శిథిలావస్థకు చేరడంతో సొంత నిధులతో గుడి మరమ్మత్తులు మరియు ప్రహరీ గోడ నిర్మాణం ధ్వజస్తంభం ఏర్పాటుకు గురువారం రోజున శంకుస్థాపన చేశారు. అలాగే ఫిరోజ్ గూడ లోని ముఖద్వారం కొరకు శంకుస్థాపన చేయడం జరిగింది..

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ అత్యంత పురాతనమైన హనుమాన్ దేవాలయం ఈ విధంగా శిథిలావస్థకు చేరడంతో భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు దేవాలయం మరమ్మత్తులు చేసి ధ్వజస్తంభం ఏర్పాటు చేస్తున్నామని ..అలాగే ప్రహరీ గోడ నిర్మాణం కూడా పూర్తి చేస్తామని, తాను ఎమ్మెల్యే అయిన తర్వాత సొంత నిధులతో మరియు గ్రామస్తులు సహకారంతో అతి పురాతనమైన కూకట్పల్లి రామాలయం పునర్నిర్మించుకు న్నామనీ..అలాగే నియోజకవర్గంలోని పురాతన దేవాలయాలకు తన వంతు సహాయం చేస్తూ భగవంతుడు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నా నని ఆనందం వ్యక్తం చేశారు ...అంతేకాకుండా ఒక ఊరిలో దేవాలయం బాగుంటే ఆ ఊరి ప్రజల సుభిక్షంగా ఉంటారని ..అందుకనే నిత్య పూజలతో దేవాలయాలు కళకళలాడితే.. సిరిసంపదలతో, సుఖ సౌఖ్యాలతో గ్రామాలు కలకలాడుతాయని అన్నారు.. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# సఫిల్ గూడలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్ 23 మే

హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం మల్కాజిగిరి నియోజకవర్గం, సఫిల్ గూడా కృప కాంప్లెక్స్ లో సంజీవ్ ప్రశాంత్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి , అనంతరం అన్న వితరణ, భక్తులకు త్రాగు నీరును అందించారు. మల్కాజిగిరి కార్పొరేటర్ ఉరవల్లి శ్రవణ్ కుమాం, బిజెపి ఓబీసీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి సంతోష్ కుమార్ మాట్లాడుతూ శ్రీ శ్రీరామ చంద్ర ప్రభు ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, హనుమంతుని పవిత్ర తేజస్వితో మీ జీవితమంతా ధైర్యంగా, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో విజయవంతంగా సాగాలని ఆ ఆంజనేయస్వామిని ప్రార్థిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు నందు యాదవ్, శ్రీకాంత్ ముదిరాజ్, ఉడుత నవీన్, మురళి గౌడ్, చిరంజీవి, శర్మ , ప్రభాకర్ గౌడ్, ప్రసన్న ,వీరేష్ యాదవ్, కుమార్, ఆనంద్, సుహాసిని, తిరుమల దేవి, మురళి, రాచకొండ మహేష్ శ్రీనివాస్, వెంకట్, స్థానిక ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా పాల్వంచ లోని పలు దేవాలయాల్లో జరిగిన పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి :

హనుమాన్ జయంతి సందర్భంగా పాల్వంచ పట్టణంలోని పలు దేవాలయాల్లో జరిపిన పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని పూజలు చేశారు. అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజారి బృందావనం నరసింహమూర్తి, ఆధ్వర్యంలో జరిగిన ఆకు పూజ కార్యక్రమంలో కొత్వాల పాల్గొన్నారు. పాత పాల్వంచలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదానాల్లో కొత్వాల, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో వందలాదిమంది భక్తులు పూజలు చేశారు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, ఉండేటి శాంతి వర్ధన్, సుంకర వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.23)జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా గ్రామ పురోహితులు గౌరీభట్ల విజయకుమార్ శర్మ,ప్రమోద్ కుమార్ శర్మలఆధ్వర్యంలోగణపతి పూజ,నవగ్రహాల పూజ,శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి అభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సంకూరి బాలయ్య,ఆముదాల చంద్రయ్య గౌడ్,ఆముదాల రాజేందర్ గౌడ్,మద్ది నరసింహ,కుంచారపు కృష్ణ,సంకూరి సంతోష్,పొగాకు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా.**

భువనగిరి పట్టణంలో హనుమాన్ వాడ లో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం లో శ్రీ ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఆంజనేయ స్వామి అనుగ్రహంతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుతున్నాం శ్రీ హనుమాన్ జయంతి ప్రత్యేక పూజలు దేవాలయ చైర్మన్ నిర్వహించినారు ప్రసాదం పంపించేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కుక్క దూగు అశోక్ ఆలయ పూజా కోటేశ్వర్ శర్మ ధర్మకర్తలు కానుగంటి ప్రేమ్ కుమార్ ఆకుల శివ వడ్డే జ్యోతి బాల్రాజ్ సేవాదళ్ నాయకులు పిట్టల బాలరాజు శ్రీనివాస్ పోచయ్య భక్తులు పాల్గొన్నారు.


## ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్న దొడ్ల వెంకటేశ్ గౌడ్



**జనసముద్రం న్యూస్,కూకట్పల్లి ప్రతినిధి. మే 23**

124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన శుభసందర్భంగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ. సి చైర్మన్ గౌరవ శ్రీ అరేకపూడి గాంధీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు నార్నే శ్రీనివాస్ తో కలిసి ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయం వద్ద వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, మాదాపూర్ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి రోటరీ సెంటర్ క్లబ్ బీద కుటుంబానికి చదువు కొరకు ఆర్థిక సాయం




**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి కి చెందిన ఆటో డ్రైవర్ కొంగలరాజు కుమార్తె కుమారి మహేశ్వరి, అండమాన్ నికోబార్ దీవిలోని పాండిచ్చేరి యూనివర్సిటీ లో ఎం ఎస్ సిమెరైన్ సబ్జెక్ట్ నందు చివరి సెమిస్టర్ చదువుతుంది, పేద కుటుంబానికి చెందిన తమకి చివరి విడత ఫీజు సహాయం చేయమని రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ వారిని సంప్రదించగా క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ వివేరా హోటల్ గ్రూప్ అధినేత శ్రీ, సద్ది వెంకటరెడ్డి వెంటనే స్పందించి వారి గురువు గారైన సద్గురు శ్రీ శ్రీ శ్రీ కందుకూరి శివానంద మూర్తి, గురూజీ గారి పేరు మీద Rs.25000/బి అందించటం జరిగింది, ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు శ్రీ.హనీఫ్, elect ప్రెసిడెంట్ శ్రీ.డా.సుమంత్, ఏపీ. ఉపేందర్ రావు, డి. బాలాజీ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి 3 వ ర్యాంకు సాధించిన వైష్ణవి



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.23)జనసముద్రం న్యూస్ భువనగిరి:**

గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు నిర్వహించిన టీజీ ఆర్ జె సి సెట్ ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ హై స్కూల్ కు చెందిన విద్యార్థిని తోటకూర వైష్ణవి రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు సాధించింది.మే 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 35 పాఠశాలల్లో నిర్వహించిన ఈ ఎంట్రెన్స్ పరీక్షకు 61, 476 మంది హాజరయ్యారు.ఇటీవల విడుదలైన ఫలితాలలో తోటకూర వైష్ణవి రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు,తోటకూర శ్రీవిద్య 89వ ర్యాంకు,అర్పిత్ యాదవ్ 129వ ర్యాంకు సాధించడం పట్ల ఆ పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూర యాదయ్య,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన టీజేయు యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండి షానూర్ బాబా



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.23)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని సిద్దిపేట జిల్లాలో గల ప్రముఖ ప్రసిద్ధిగాంచిన హజ్రత్ సయ్యద్ కరీముల్లా షాఖాద్రి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మైనార్టీ రాష్ట్ర నాయకులు,తెలంగాణ జర్నలిస్ట్యూనియన్యాదాద్రిభువనగిరిజిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.

## హనుమాన్ జయంతి సందర్భంగా ఆర్థిక వితరణ



**ఏటూర్ నాగారం, జనసముద్రం న్యూస్, మే 23.**

ఏటూరు నాగారం మండలంలోని ఓడవాడకు చెందిన అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి, కాకులమర్రి లక్ష్మణ్ బాబు బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ?10,000/- గుడి నిర్వాహకులకు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాస్ సునీల్ కుమార్ గారు, తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, గండేపల్లి నర్సయ్య, శ్రీను, గుడి నిర్వాహకులు . వంగాల వీరన్న, వావిలాల పోశయ్య, అంతటి నాగరాజు, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, బోట తిరుపతమ్మ, లొట్టా పెట్టల రాజేష్, పాపయ్య స్వామి, మెరుగు వెంకటేశ్వర్లు, దాసరి సమ్మయ్య, వంగరి బిక్షపతి, చిప్ప నాగరాజు, బిక్షపతి, ఆకునూరి యశ్వంత్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రోడ్డుపై ఏర్పడిన గుంతలను పుడ్చివేయించిన గనుల ఎడి సత్యనారాయణ



**జనసముద్రం ప్రతినిధి పెద్దేముల్ (మే23)**

పెద్దేముల్ మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు నుండిబాబుజగ్జీవన్ రామ్ వరకు వెళ్లే దారిలో గుంతలు ఏర్పడటంతో గుంతలు మొరంతో పుడ్చివేయించారు.

ఇట్టి కార్యక్రమంలో పెద్దేముల్ మండల ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్,ఎంపీడీవో రతన్ సింగ్ పాల్గొన్నారు.

# బయ్యారంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గృహ నిర్మాణ, పబ్లిక్ రిలేషన్ శాఖ మంత్రి వర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

**బయ్యారం మండలం ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ మే 23**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో మన రాష్ట్ర రెవెన్యూ& గృహ నిర్మాణ, పబ్లిక్ రిలేషన్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికిన భక్తులు...పొంగిలేటి ని శాల్వాతో ఘనంగా సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ , రామాలయ ఉత్సవ కమిటీ సభ్యులు..

మహబూబాబాద్జిల్లా బయ్యారం మండల కేంద్రంలో స్థానికరామాలయఉత్సవకమిటీ ఆధ్వర్యంలో హనుమన్జయంతివేడుకలనుఘనంగానిర్వహించారు . ఈ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామికి హనుమాన్ చాలీషా, అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పూజల అనంతరం భక్తులందరూ జగ్గుతండా,బయ్యారంపురవీధుల్లోర్యాలీనిర్వహించారు .అనంతరం శ్రీ కోదండ రామస్వామి ఫంక్షన్ హాల్ లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన



రాష్ట్ర రెవెన్యూ &గృహ నిర్మాణ, పబ్లిక్ రిలేషన్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై భక్తులకు అన్నం వడ్డించారు దీంతో భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగాఅనుకోకుండాఈకార్యక్రమానికిహాజరయ్యాన ని దీంతో స్థానిక రైతులు బయ్యారం మండలంలో పలు సమస్యలను మరియు బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధి చేయాలని కోరుతున్నారు అతి త్వరలోనే బయ్యారం పెద్ద చెరువును సందర్శించి మండలంలో పర్యాటిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ , సింగిల్ విండో డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్ , చెరుకుపల్లి నాగమణి కాంగ్రెస్ భద్రాది కొత్తగడం జిల్లా యువజన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బానోతు రాము నాయక్,జిల్లా మహిళా అధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, మాజీ సర్పంచ్ బోడ రమేష్, జగ్గుతండా గ్రామ అధ్యక్షులు నాగరాజు, నాయకులు పగడాల శ్రీనివాస్, సుమన్, చెరుకుపల్లి నరసయ్య, బరిగల ఉపేందర్, చంద్రారెడ్డి, రవి నాయక్, రామాలయ ఉత్సవ కమిటీ సభ్యులు వై.యస్, కొల్లా వెంకటేశ్వర్లు, పుసులూరి మాధవరావు, చల్లగుల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో విధులు నిర్వహించాలి, కారుణ్య నియామక పత్రం అందజేత

**జనసముద్రం న్యూస్ జైపూర్ మే 23:**

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో సీనియర్ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న గంధం వెంకటి, అనారోగ్య కారణంతో మెడికల్ ఇన్వాలి డేట్ అవ్వగా, గంధం వెంకటి, కుమారుడు గంధం మహేష్ కు గురువారం రోజున జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అడ్మిన్ భవనంలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఈడి) చెన్నకేశవుల చిరంజీవి, జనరల్ మేనేజర్ (ఈ అండ్ ఎం) కే శ్రీనివాసులు చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రం అందజేశారు, ఈ సందర్భంగా జీఎం (ఈ అండ్ ఎం) కే శ్రీనివాసులు మాట్లాడుతూ సింగరేణి చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం (ఐ ఆర్ ఎస్) ఆదేశాలతో, సింగరేణి సంస్థ రకరకాల అనారోగ్య కారణాలతో ఉద్యోగం చేయలేని కార్మికులకు మెడికల్ బోర్డు ద్వారా వారిని పరీక్షించి



వారు మెడికల్ ఇన్వాలి డేట్ అయితే కార్మికుని కుటుంబంలో అర్హత కలిగిన ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇస్తూ వారి కుటుంబానికి వెన్నుదన్నుగా నిలుస్తున్నదని అన్నారు, సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక అవకాశం అని దానిని సద్వినియోగం చేసుకుంటూ తన కుటుంబాన్ని తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు, పవర్ ప్లాంట్ ఈడి చెన్నకేశవులు చిరంజీవి మాట్లాడుతూ సింగరేణి చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం(ఐఆర్ఎస్) దిశా నిర్దేశంలో కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాల ను చేపడుతున్నారని అందులో భాగంగా చేపట్టిన కారుణ్య నియామకాలు ఎన్నో కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని, అలాగే పనిలో క్రమశిక్షణతో మెలగాలని సీనియర్ కార్మికులుఅధికారుల సూచనలను పాటించాలన్నారు, ఈ కార్యక్రమంలో (ఏజీఎం) ఫైనాన్స్ మురళీధర్, గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ, అధికారుల సంఘం బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, ఎస్ అండ్ పిసి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు

## జర్నలిస్టుల ఫోరం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

**- 31న హైదరాబాద్ లో జరిగే రజతోత్సవ వేడుకలకు జర్నలిస్టులు తరలి రండి**
**- జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ.. చిర్రా రవి పిలుపు**

**జనసముద్రం న్యూస్, ఖమ్మం మే 23 :**
**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకలు ఈనెల 31న హైదరాబాద్ లో అట్టహాసంగా జరగనున్నాయి. ప్రచార కార్యక్రమంలో భాగంగా టియుడబ్ల్యూజే టి జె ఎఫ్ వాల్ పోస్టర్ ను రాష్ట్ర రెవెన్యూ, గృహ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం కలెక్టరేట్లో గురువారం ఆవిష్కరించారు. రజతోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న సందర్భంగా జర్నలిస్టులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.



జిల్లాఅధ్యక్షప్రధానకార్యదర్శులుఆకుతోటఆదినారాయ ణ.. చిర్రా రవి, లు మాట్లాడుతూ.. ఈనెల 31న హైదరాబాద్ లో జరగనున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరంరజతోత్సవసంబరాలనునిర్వహించబోతున్నామ ని, ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

24న ఆర్ టి ఐ కమిషనర్ సీనియర్ జర్నలిస్ట్ పి. వి. శ్రీనివాస్ రావు కు అభినందన సభ ఈ నెల 24న ఆర్ టి ఐ కమిషనర్ సీనియర్ జర్నలిస్ట్ పి. వి. శ్రీనివాస్ రావు కు ఖమ్మంలో ఆత్మీయ అభినందన సభనునిర్వహిస్తున్నామని,ఈకార్యక్రమాన్నిజయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజనీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, వనం నాగయ్య, మందుల ఉపేందర్, దుంపల భాస్కర్,శ్రీధర్ శర్మ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి,నరాని సాయి, కెమెరామెన్ల సంఘం వృద్వి,గద్దం సతీష్ శంకర్, నాయకులు వెంకటకృష్ణ, పి సి డబ్ల్యూ నరేష్, పొన్నెబోయిన పానకాలరావు, ఉల్లోజు రమేష్ , ఇసంపల్లి వెంకటేశ్వర్లు, నల్లమోతు శ్రీనివాస్,వెంపటి నాయుడు,రాజేందర్రెడ్డి,గిరి,తదితరులు పాల్గొన్నారు.

## సాఫీగా కొనసాగుతున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణా తరగతులు.

**- “సైన్స్” అంటేనే కృత్యాలు, ప్రయోగాలు చేయడం**
**- గన్నేరువరం ఎం.ఈ.ఓ.కె.రామయ్య.**

**జనసముద్రంన్యూస్,జమ్మికుంట(టౌన్) : 23 మే**

తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని ఉపాధ్యాయులకు తేదీ: 20- మే-2025 నుండి వృత్యంతర శిక్షణా తరగతులు సాఫీగా కొనసాగుతున్నాయని గన్నేరువరం మండల విద్యాశాఖ అధికారి కె. రామయ్య తెలిపారు.

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సెయింట్ జార్జ్ పాఠశాలలో ఈ శిక్షణా తరగతులు కొనసాగుతున్న విషయం విధితమే.శిక్షణా కార్యక్రమం లో మూడవ రోజులో భాగంగా ఉపాధ్యాయులు ఆక్టివిటీస్, (కృత్యాలు) ప్రయోగాలు, అన్వేషణలు చేయడం ఎంతో ఆకర్షణీయంగా మారింది.

తరగతి గది నే ఒక ప్రయోగశాలగా మార్చుకొని పెరుగుతున్న సాంకేతిక నైపుణ్యాలకు అనుగుణంగా




బోధిస్తూవిద్యార్థులను తీర్చిదిద్దే బాధిత ఉపాధ్యాయుల భుజస్కంధాలపై ఉందని తెలిపారు.

ఉపాధ్యాయులకుఈశిక్షణాతరగతులుబోధనావ్యూహా లు పెంపొందించేందుకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు.

పుట్టుక నుండి జీవితం ముగిసే వరకు గణితం, సైన్స్ సబ్జెక్టులతోనేముడిపడిఉందనిప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ



ప్రస్తావించారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో ఎం.ఆర్.పి.లు (మండల రిసోర్స్ పర్సన్స్) ఇ.మల్లేశం, ఎన్.చుక్కయ్య, జి.శ్రీనివాస్, జి.మహేష్, జి.కిరణ్, కె, శ్రీనివాస్ రెడ్డి, ఆర్.వేణుగోపాల్, ఎస్.శ్రీలత, సి.ఆర్.పి. అనిత మరియువివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవానికి మంత్రి పొన్నం ప్రభాకర్,పొన్నం అనుప్ ఆహ్వానించినా గౌడ సంఘం

**జనసముద్రం న్యూస్ హన్మకొండ మే23:**

ఎల్కతుర్తి మండలం వీరనారయణపూర్ గ్రామం లో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని హుస్నాబాద్ లోని ఏం ఎల్ ఏ క్యాంప్ ఆఫీస్ లో మంత్రిని కలిసిన గౌడ సంఘం నాయకులుగ్రామంలోఎల్లమ్మతల్లిగుడిప్రారంభోత్సవాని కి రావలసిందిగా ఆహ్వానించారు ఎల్లమ్మ తల్లి గుడికి లక్ష రూపాయలను విరాళంగా ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసారు,



హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఎల్కతుర్తి మండల ఇంచార్జ్ పొన్నం అనుప్ గౌడ్ ని మర్యాదగా పూర్వకంగాకలిసిన కాంగ్రెస్ నాయకులు.



ఈ కార్యక్రమంలో గ్రామం గౌడ సంఘం నాయకులు అధ్యక్షులు,కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు,వీరితోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## మంచిర్యాల టు ఆదిలాబాద్ నిర్మల్ వెళ్లే రహదారి ప్రక్కనే టేకు భారీ వృక్షాలను కలప స్మగ్లర్లు రంపలతో కోసుకుపోతున్న పట్టించుకోనీ అటవీ అధికారులు





**జనసముద్రం న్యూస్ రిపోర్టర్**
**జన్నారం మండలం మే 23 :**
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ బీట్ లో గల మంచిర్యాల నుండి ఆదిలాబాద్ నిర్మల్ వెళ్లే రహదారికి సుమారుగా 15 నుంచి 20 మీటర్ల దూరంలో గుర్తుతెలియని కలప స్మగ్లర్లు భారీ టేకు వృక్షాలను రంపలతో కోసుకెళు_న్నప్పటికీజన్నారం మండలం చింతగూడ గ్రామంలో జరిగే కలప స్మగ్లర్లను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అటవీ అధికారులు అయినప్పటికీ ఇప్పటికైనా కనీసం చింతగూడ మెయిన్ రోడ్డుకు కూత వేటు దూరంలో టేకు భారీ వృక్షాలను కోసుకొని పోతున్న స్మగ్లర్లను గుర్తించి తక్షణమే వారిని మీ అటవీశాఖ కస్టడీలోకి తీసుకొని ఇలాంటి కల్ప స్మగ్లింగ్కు మరోసారి కలప దొంగతనానికి గురికాకుండాచూడాలనినిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్న వారిపై తక్షణమే అటవీ చట్ట ప్రకారంగా వారిని శిక్షించాలని అలాగే అటవీ అధికారులను ఇప్పటినుండి అప్రమత్తం చేసి తక్షణమే భారీ టేకు వృక్షాలను కోసుకెళ్తున్న వ్యక్తులపైతక్షణమేచర్యలుతీసుకోవాలనిఅంతేకాకుండా అటవీ పర్యావరణ కాలుష్యాన్ని కాపాడి అడవిని పెంపొందించాలని చింతగూడ గ్రామస్తులు మరియు జన్నార మండల ప్రజలు వాపోతున్నారు

## స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

**- సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి మార్గం**
**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**జనసముద్రం న్యూస్,**
**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:**
హరిత విప్లవ పితామహుడు డాక్టర్ స్వామినాథన్ నాయకత్వంలో 2005 లో ఏర్పడిన జాతీయ వ్యవసాయ కమీషన్ నివేదిక పరిగణనలోకి తీసుకుని వ్యవసాయ ఉత్పత్తుల ధరలు నిర్ణయం చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం బోనకల్ మండలం పెద్ద బీరవల్లి లో ఆళ్ళ హనుమంతరావు అధ్యక్షతన జరిగిన రైతు సదస్సులో రాంబాబు మాట్లాడుతూ దేశంలో నెలకొన్న రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభం పరిష్కారం కోసం యూపీఏ వన్ ప్రభుత్వం నియమించిన స్వామినాథన్ కమిషన్ 2006 నివేదిక కేంద్ర ప్రభుత్వం కు అందించి ఇరవై సంవత్సరాలు అవుతున్నా అమలుకు నోచుకోలేదు అని అన్నారు.



స్వామినాథన్ కమిషన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చు పరిగణనలోకి తీసుకుని పంటల ధరలు నిర్ణయం చేయాలి అని నరేంద్ర మోడీ ప్రభుత్వం భూమి కౌలు, కుటుంబ సభ్యులు శ్రమ, పెట్టుబడి పై వడ్డీ మొదలగు అంశాలు ఉత్పత్తి ఖర్చు నుంచి మినహాయించి ధరలు నిర్ణయం చేసి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం ధరలు నిర్ణయం చేస్తున్నాము అని రైతులను తప్పు దారి పటించే ప్రయత్నం చేస్తుంది అని అన్నారు సమగ్ర ఉత్పత్తి ఖర్చు కి అదనంగా ఏభై శాతం జోడించి పంట ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయడం స్వామినాథన్కమిషన్ సిఫార్సులు లో అతిముఖ్యమైన అంశం అన్నారు, వ్యవసాయం లో రెట్టింపు దిగుబడి సాధించిన రైతులకు గిట్టుబాటు కావడం లేదని దీనికి కారణం మద్దతు ధర లేకపోవడం వల్ల అన్నారు,గిట్టుబాటు ధరలు కోసం దేశవ్యాప్తంగా రైతులు జరుపుతున్న ఉద్యమం లో భాగస్వాములు కావాలని కోరారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి అమలు చేయనునా భూ భారతి చట్టం రైతులు సమస్యలు పరిష్కారం చేయలేదు అని కేవలం భూ యజమానులు సమస్యలు పరిష్కారం చేస్తుంది అని అన్నారు , సమగ్ర భూ సర్వే మాత్రమే భూ యజమాన్య సమస్యలు పరిష్కారం చేస్తుంది అని అన్నారు, కౌలు రైతులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేసేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2011 లైసెన్స్ డు సాగు దారుల చట్టం తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సొసైటి ఛైర్మన్ చింతలచెర్వు కోటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు దొండపాటి నాగేశ్వరరావు,కిలారు సురేష్, పెద్దప్రోలు కోటేశ్వరరావు, ఆళ్ళ ప్రసాద్,ఎర్రబోయిన కృష్ణ,మాదినేనినరసింహారావు,సాయిబాబు,పాపారావు, రమేష్ , రామారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల స్థాయికి తగిన బోధన చేయాలి
## మూడవ రోజు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న మైన్స్ ఏడి సత్యనారాయణ


**జనసముద్రం న్యూస్, తాండూరు (మే 23)**
పెద్దేముల్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మూడవ రోజు తాండూర్ గనులు ఎడి పెద్దేముల్ మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, పెద్దేముల్ ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్ మండల అభివృద్ధి అధికారి రతన్ సింగ్ఉపాధ్యాయులశిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉపాధ్యాయులు విద్యార్థుల స్టేయిని అంచనా వేసి తగిన విధంగ బోధన చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థుల్లో చదువుల పట్ల ఆసక్తి పెంచడంలో ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్తులను ఆదిక సంఖ్య లో చేర్చుకొని విద్యా వ్యవస్థను పటిష్ఠం చేయాలన్నారు.




ఈ సందర్బంగా మండల విద్యాదికారి నర్సింగ్ రావు మాట్లాడుతు ప్రభుత్వ పరంగా నిర్వహించే శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొనివిద్యార్తులనుప్రగతిపథంలోనడిపించాలన్నారు. విద్యా లక్ష్యాలను అదిగమించడమే అందరు భాద్యత అన్నారు. ఈ కార్యక్రమములో శిక్షణా కేంద్రం ఇంచార్జి ద్యావరినరేందర్రెడ్డి,రిసోర్స్ పర్సన్ బంధెప్ప,విజయ, నర్సిములు,శోభన్బాబు,నర్సిములు,రహమత్,రమేష్ , రాఘవేందర్ ఉపాధ్యాయులు మండల వనరుల కేంద్రం సిబ్బంధి పాల్గొన్నారు.

## భారత సైనికుల సేవలు అనిర్వచనీయం పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్ రావు

**జనసముద్రం న్యూస్, తాండూరు (మే23)**
భారతదేశరక్షణలోసైనికులుచూపించేధైర్యసాహసాలు చరిత్రలో అనిర్వచనీయం అని పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్ రావు అన్నారు.పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతా పాటశాల అవసరాలలో తిరంగా కార్యక్రమంలో భాగంగా రిటైర్డ్ సైనిక ఉద్యోగి విద్యాసాగర్ ను ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఆపరేషన్ సింధూర్లో భారత సైనికుల సేవలను, సాధించినవిజయాలనుఉపాధ్యాయులుకొనియాడారు



.పదవీ విరమణ పొందిన సైనిక ఉద్యోగి విద్యాసాగర్

మాట్లాడుతూ బాల్య దశ నుండే విద్యార్థుల హృదయాలలో దేశభక్తి భావాలను జనింపజేసే భాద్యత ఉపాధ్యాయులదే అని అన్నారు.ప్రతి పౌరుడు జీవితంలో క్రమశిక్షణను అలవర్చుకొని దేశ రక్షణకు పాటు పడాలన్నారు.భారతమాత సేవలో జీవితాలను దాన్యం చేసుకొని తరించాలన్నారు.ఈఈ శిక్షణ కేంద్రం ఇంచార్జి ద్యావరి నరేందర్రెడ్డి, ఉపాధ్యాయులు, మండల వానరుల కేంద్రం సిబ్బందీ పాల్గొన్నారు

## యువజన సంఘాల అధ్వర్యంలో పెద్దేముల్ మండల కేంద్రంలో తిరంగా ర్యాలి

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే 23)**
పెద్దేముల్ మండల కేంద్రంలో పహెల్గాం ఉగ్రదాడి తర్వత ఆపరేషన్ సింధూర్ లో భారత సైన్యం విరోచితంగాపోరాడి పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలపై దాడిచేసివందలమంది ఉగ్రవాదులని మట్టుబెట్టారు. పాకిస్తాన్ ఉగ్రవాదం పై భారత్ విజయ దుంధుభి మోగించినందుకు త్రివిధ ధలాలా సేవలకు కృతజ్ఞతగా తిరంగా యాత్రను పెద్దేముల్ గ్రామంలోని పురవీధుల గుండా భారత్ మాతా కి జై జై జవాన్ – జై కిసాన్ అనే నినాదాలు చేస్తూ చౌరస్తా దగ్గర మానవహారం ఏర్పాటు చేసి ఆపరేషన్ సింధుర్ లో ప్రాణాలు కోల్పోయిన భారత సైనికులకునివాళులు అర్పించి మౌనం పాటించారు. కుల మతాలకు పార్టిలకు అతీతంగా ర్యాలి లో పాల్గొన్నారు.






బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ మాట్లాడుతు ప్రపంచ దేశాలకు భారత సైన్యం సత్తా చూపి భారత్ వైపు చూడాలంటే బయపడే విదంగా భారత సైన్యం చేసిన విరోచిత పోరాటాన్ని కొనియాడారు.భవిష్యత్ లో భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే బయపడే విదంగా చేసిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియజేసారు.
ఈ కార్యక్రమములో బిజెపి మండల అధ్యక్షుడు వీరు శివాజీ,టిపిసిసి రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ రియాజ్, జై శ్రీరామ్ అశోక్,రవి,శేఖర్,అఖిల్,వేదం చారి, ప్రవీణ్,నాగరాజ్ గౌడ్,భీమేష్,గోవింద్, కృష్ణ, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : నందకిషోర్.

**జనసముద్రం న్యూస్, పినపాక, మే 23:**



శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో పాటిస్తూ విద్యార్థుల నుంచి ఉన్నత ఫలితాలు సాధించాలని రాష్ట్ర సెంటర్ స్క్వేర్ ఫౌండేషన్ రిసోర్స్ పర్సన్ నందకిషోర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజున గురువారం ఆయన జిల్లా రిసోర్స్ పర్సన్స్ తో కలిసి సందర్శించారు. శిక్షణ జరుగుతున్న తీరును పరిశీలించారు. నేటి వరకు జరిగిన శిక్షణపై ఉపాధ్యాయులను ప్రశ్నించి వారు తెలిపిన సమాధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక, కరకగూడెం ఎంఈఓ లు కొమరం నాగయ్య, జి. మంజుల, జిల్లా రిసోర్స్ పర్సన్లు శంకర్, శోభన్, సిఎఫ్ ఫౌండేషన్ సభ్యుడు కార్తీక్, రెండు మండలాల ఆర్పీ లు, సిఆర్పిలు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.



## వాహన తనిఖీల్లో గుడుంబా పట్టివేత.

**జనసముద్రం న్యూస్,పినపాక, మే 23.**
పినపాక మండలం, జానంపేట గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా వ్యక్తి అనుమానాస్పదంగా రావడం గమనించి, అతనిని ఆపి తనిఖీ చేయగా 08 లీటర్ల నాటు సారా పట్టుబడింది.అతనిని విచారించగా భూక్య రామారావు, పినపాక మండలం,దుగినేపల్లి గ్రామస్తుడని అతనిని అదుపులోకి తీసుకొని నాటు సారా, రవాణా కి ఉపయోగించిన ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ రాజి రెడ్డి తెలిపారు. మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటుసారా తయారు చేసినా, విక్రయించినా మరియు నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లం, పటిక అమ్మినా, సరఫరా చేసినా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో కానిస్టేబుల్ లు శ్రీను, ఆంజనేయులు, సతీష్, ప్రసన్న కుమార్ లు పాల్గొన్నారు.

## విత్తనాల సీజన్ ప్రారంభమైంది. రుణమాఫీ రైతు భరోసా ఎక్కడ?
## నున్న నాగేశ్వరరావు సిపిఎం జిల్లా కార్యదర్శి

**జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి :**





వ్యవసాయ పనులు ప్రారంభం అయ్యాయి రైతులు విత్తనాలు దుక్కులు దున్నేందుకు ప్రభుత్వం ఇస్తానన్న రుణమాఫీ రైతు భరోసా? ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ఇంకెప్పుడు అమలు చేస్తారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ప్రశ్నించారు.
సిపిఎం పార్టీ మధిర నియోజకవర్గ సమావేశం శీలం నరసింహారావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ రైతులకు పేద ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా డబ్బులు లేవంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం చాలా దురదృష్టకరమని అన్నారు. పేద ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి డబ్బులు లేవనడం ఇతర రంగాలకు డబ్బులు మళ్ళించడం ఖర్చు చేయడం ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రి తమ ఖర్చులు తగ్గించుకున్నారా? ఆడంబరాలు ప్రభుత్వ అనవసర ఖర్చులు తగ్గించలేదు కాబట్టి రైతుల, కూలీలకు ఇచ్చిన హామీలను తక్షణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, మాట్లాడుతూ కూలీలకు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దొండపాటి నాగేశ్వరరావు, మందా సైదులు,బట్టు పురుషోత్తం, కిలారి సురేష్, రాచబంటి రాము, పాపినేని రామనసయ్య, తదితరులు హాజరయ్యారు.

## కాళేశ్వర గోదావరి త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.22) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా,మహాదేవపూర్ మండల కేంద్రం కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చిన సందర్భంగా గురువారం రోజున కాళేశ్వర గోదావరి త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల్ మాజీ ఎంపిపి,మేడ్చల్ నియోజకవర్గ బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని,12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే సరస్వతి పుష్కరాలలో పాల్గొనడం సంతోషకరం అన్నారు.

## ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణాలను తనిఖీ చేసిన సీఐ పులి రమేష్



**జనసముద్రం న్యూస్ మే 23 ఎల్కతుర్తి మండల్**




ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గురువారం రోజున ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఆద్వర్యంలో మండలంలోని పలు ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్ దుకాణాలను ఆకస్మిక్రంగా తనిఖీ చేశారు.దామెర లోని లక్ష్మి ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ & సీడ్స్,ఎల్కతుర్తి లోని రాజరాజేశ్వర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్ దుకాణాలను పరిశీలించారు. నకిలీ విత్తనాలు గానీ, కాలం చెల్లిన విత్తనాలు గానీ రైతులకు అమ్మకూడదని స్టాక్కు సంబంధించిన రికార్డులు సరిగా చూసుకోవాలని, రైతులకు ఇచ్చునప్పుడు రషీదులు ఇవ్వాలని, ధరలకు సంబంధించిన ధరల పట్టిక ప్రతి రోజు అందరికీ కనిపించే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలియజేసారు. ఎవరైనా నకిలీ విత్తనాలువిక్రాయించినచోకఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎఈఓ పున్నం చందర్, ఎ ఒ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల



**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(మే.23) జనసముద్రం న్యూస్**
వలిగొండ మండలం వెలువర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు( రిపోర్టర్) కూచిమల్ల నాగేష్ మాతృమూర్తి లక్ష్మమ్మ ఇటీవల మరణించి నందున వారి కుటుంబాన్ని పరామర్శించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెడన మండలం దావోజీ పాలెం గ్రామంలో 11 రోజులపాటు జరగనున్న శ్రీ విజయ అమలేశ్వరీ దేవి ఉత్సవాలలో భాగంగా తొలిరోజు అమ్మవారి అలంకరణ.



(జనసముద్రం న్యూస్ పెడన. మే 22)

శ్రీ విజయ అమలేశ్వరి దేవి దేవస్థానం ఫ్యామిలీ ట్రస్ట్, పెడన మండలం దావజీపాలెం లో ఏం చేసియున్న విజయ్ అమలేశ్వరి దేవి ఆలయంలో ప్రతి 11 సంవత్సరాలకు ఒక సారి 11 రోజులు సాంప్రదాయ బద్ధంగా జరిగే క్రతువులు ఈ నెల 22.నుంచివచ్చేనెల.06.తేదీవరకు జరుపుటకుసు ముహూర్తందైవజ్ఞుల చే నిర్ణయించబడినది. ఈ కార్యక్రమాలు ఆలయ చైర్మన్ అంకెం శ్రీనివాస్ చైతన్య కంటి ఆసుపత్రి వారు తెలియజేసారు.

## పెడన లో హనుమాన్ శోభాయాత్ర



(జనసముద్రం న్యూస్ పెడన) మే22)

గూడూరు మండలం పిండివారిపాలెం గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవాలయం నందు నూతన శ్రీ వీరాంజనేయ స్వామి హనుమాన్ జయంతి వేడుకలు హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర పిండి వారి పాలెం లో ప్రారంభించబడి పోసిన వారి పాలెం అభయాంజనేయ స్వామి సురదాయపేట అభయాంజనేయ స్వామి దేవాలయం, అనంతరం బ్రహ్మపురం ఆంజనేయస్వామి, పెడన పైడమ్మ తల్లి ఆలయం, అనంతరం దక్షిణ తెలుగు పాలెం దేవాలయం అనంతరం తోటముల ఆంజనేయస్వామి దేవస్థానం అనంతరం శివాలయం ఊరేగింపుగా సాగినది. ఈ కార్యక్రమంలో రాధ మనోహర్ దాస్ మాట్లాడుతూ హిందువులందరూ ఐక్యంగా ఉండాలని, రామాయణ మహాభారత కథలను పిల్లలకు వినిపించి ఆ కథలో ఉన్న నీతిని తెలియజేయాలని, పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం కృష్ణాజిల్లా విశ్వహిందూ ఐక్యవేదిక నాదెండ్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగినది.

ఈ కార్యక్రమంలో పిండి వారి పాలెం వీరాంజనేయ స్వామి కమిటీ వారు సిరివెళ్ల శ్రీనివాసరావు, గంజాల గోవర్ధన, పిండి ప్రసాదు, దేసు వెంకన్న, గంజాల మారయ్య,దేసు తాతారావు, పేరే హరిబాబు, సిరివెళ్ల సుబ్రమణ్యం, ముచ్చు రాముడు, శ్రీ హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## కృత్తి వెన్ను చిన్న గొల్లపాలెం పంచాయతీ ఏటి పొగరులో శ్రీ కనకదుర్గ మ్మ జాతరలో పెడన ఎమ్మెల్యే కాగిత



(జనసముద్రం న్యూస్ పెడన. మే 22)

కృత్తివెన్ను మండలం చిన్న గొల్లపాలెం పంచాయతి ఏటిపొగరు లో శ్రీ శ్రీ కనకదుర్గమ్మ జాతర లో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అమ్మ వారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం కమిటీ సభ్యులు ఆలమ్మర్యాదలతో ప్రసాదాలు అందజేశి ఘనంగా కృష్ణ ప్రసాద్ ను సత్కరించారు ఆయన తో పాటు ఎవిమ్సీ చైర్మన్ ఒడుగు తులసీ రావు,మండల తెలుగు దేశం పార్టీ ప్రధానకార్యదర్శి పిన్నెంటి రత్తయ్య ,డీసీ చైర్మన్ నెక్కంటి భాస్కరరావు, కొప్పాదివెంకన్నబాబు, నడకుదిటివీర్రాజు,బొల్లంఅబద్దం, కర్రెంసెట్టిచిన్నారి,సొనారాంబాబు, గుడిశేవకొండ,కొప్పర్తిరంగారావు,బొలిసెట్టిశ్రీను,బలరామ్ ,చేకూరి వెంకట్రావు,నడకుదిటిఆంజనేయులు , మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కృత్తి వెన్ను అడ్డపర్ర గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకల్లో పెడన ఎమ్మెల్యే కాగిత



(జనసముద్రం న్యూస్ పెడన) మే 22

కృత్తివెన్ను మండలం అడ్డపర్ర గ్రామంలో వైభవోపేతంగా జరుగుతున్న శ్రీ హనుమజ్జయంతి వేడుకల్లో కూటమి నేతలతో కలిసి పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు..

## భర్త ఆచూకీ తెలవక పోవడంతో భార్య ఆందోళన.

## ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన జమ్మికుంట (టౌన్) సి.ఐ.


జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 22 మే

తేదీ: 22 -5- 2025 రోజున ఫిర్యాది పోడేటి మరియ భర్త: దుర్గయ్య గ్రామం: ఆబాది జమ్మికుంట అనునామె జమ్మికుంట (టౌన్) పోలీస్ స్టేషన్ కి వచ్చి తన భర్త అయిన దుర్గయ్య తండ్రి: నరుసయ్య వయసు: 47 అను అతడు ప్రతిరోజు జమ్మికుంట కి తన స్నేహితులతో మద్యం తాగడానికి వెళ్లి మళ్లీ సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేవాడని కానీ తేదీ: 21- 5- 2025 రోజున ఇంటి నుండి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని తెలపబడింది.

తనకి తెలిసిన బంధువులు మరియు స్నేహితులను తన భర్త యొక్క ఆచూకీ గురించి అడగగా ఎలాంటి సమాచారం దొరకలేదని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ.రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## ఇంటర్మీడియట్ గురుకుల కళాశాలను ఏత్తివేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం మానుకోవాలి.

## ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్ డిమాండ్..



దామరచర్ల మండలం.మే 22.(జనసముద్రం న్యూస్):

రాష్ట్రంలోసాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలను ఏత్తివేయాలనే నిర్ణయం తక్షణమే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ మండల కార్యదర్శి వీరన్న నాయక్ డిమాండ్ చేసారు,సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకులాలు ద్వారా పేద వర్గాలకు ప్రధానంగా అణాగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోందని నేడు కార్పోరేట్ కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ఆసరాగా ఉన్నాయని వాటిని ఇప్పుడు ఏత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతుందన్నారు,ఈ నిర్ణయం ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోని ఈ గురుకులాలను కోనసాగించాలని పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి కళాశాలలలో ప్రవేశాలను కల్పించి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని తక్షణమే కళాశాలలను ఎత్తివేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు.

## గ్రామస్తుల దాహం తీర్చిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి మే 22

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం, దర్భ గూడెం గ్రామంలో ఎన్నో సంవత్సరాల క్రితం నుండి గ్రామస్తులకు నీటి ఎద్దడి ఉందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ఆ సమస్యపై ఆరా తీసి ప్రత్యేక శ్రద్ధతో సొంత ఖర్చులు సుమారు 5లక్షల రూపాయలతో మంచినీటిబోరును ఏర్పాటు చేశారు. నూతనంగా నిర్మించిన మంచినీటి బోరును గురువారం సాయంత్రం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించారు. ఎన్నో ఏళ్లగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న గ్రామస్తుల సమస్యను వెంటనే పట్టించుకూని పరిష్కరించినందుకు దర్భగుడెం గ్రామస్తులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పై హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భోజన వసతి ఏర్పాటను పరిశీలించిన టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

- లక్ష మంది పైచిలుకు ప్రజలకు భోజన వసతి ఏర్పాట్లు
- ఏర్పాట్లు పక్కాగా పకడ్బందీగా ఉండాలి
- టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి



రామాపురం,జనసముద్రం న్యూస్ మే 22:

ఈనెల 27, 28, 29 తేదీలలో కడప పట్టణం, పబ్బాపురం, సమీపంలో జరిగే మహానాడు కార్యక్రమానికి సంబంధించి రామాపురం మీదుగా వెళ్లే టిడిపి నాయకులు కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులందరికీ భోజనం వసతి ఏర్పాటు చేసేందుకు గురువారం రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి గువ్వలచెరువు సమీపంలో భోజన వసతి ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....

ఈనెల 27, 28, 29 తేదీలలో జరిగే మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యల హాజరు కావడం జరుగుతుందన్నారు.

మొట్టమొదటిసారిగా కడప జిల్లాలో జరిగే మహానాడుకు రామాపురం మండలం, గువ్వలచెరువు మీదుగా వెళ్లే లక్ష మందికి పైచిలుకు ప్రజలకు భోజన వసతి ఏర్పాట్లు చేయాలని ఏర్పాట్లు పక్కాగా పకడ్బందీగా ఉండాలని డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి భోజన వసతికి సంబంధించిన స్థల పరిశీలన చేశారు.

ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాపవరం పంచాయతీ మహిళా కార్యదర్శి పై గ్రామ సర్పంచ్ వేధింపులు

## గ్రామ సర్పంచ్ ని కఠినంగా శిక్షించాలని నియోజకవర్గ దళిత నాయకులు డిమాండ్





జనసముద్రంన్యూస్: బిక్కవోలు

మే:22 తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం, బిక్కవోలు మండలం కాపవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి పై గ్రామ సర్పంచ్ సత్యం శెట్టివెంకట రమణ వేధింపులు భరించలేక హత్మహత్య ప్రయత్నం చేసింది.

విజయలక్ష్మి దళిత మహిళా కావడం తో ఆమెకు నాయం జరగాలి గ్రామ సర్పంచ్ ని కఠినంగా శిక్షించాలని నియోజకవర్గ దళిత నాయకులు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపవరం గ్రామంలో ప్రస్తుత వైసీపీ సర్పంచ్ వేధింపులు తాళలేక పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిందంటే సదరు సర్పంచ్ ఆమెను ఎన్ని బాధలు పెట్టి ఉంటాడో అర్థం చేసుకోవచ్చని ఆమె ఒక దళిత మహిళ పైగా వికలాంగురాలు కూడాఅని, అటువంటి ఆమెను వేధిస్తున్న సర్పంచ్ సత్యంశెట్టి వెంకటరమణ ని కఠినంగా శిక్షించాలని వికలాంగురాలు అనికూడా చూడకుండా ఆమె విధులకు ఆటంకం కలిగిస్తూ తీవ్ర మనోవేదనకు గురి చేస్తే ఎవరికీ చెప్పుకోలేక ఆత్మహత్య యత్నానికి పాల్పడిందని. ఆమెను కులం పేరుతో దూషించాడని. గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి దాడుల నుంచి ఇంకా దళితులు కోల్కోలేదని . దళితులకు రక్షణ లేకుండా పోయిందని.

సర్పంచ్ వేధింపులు ఎవరికి చెప్పుకోలేక ఇంట్లో వారికి కానీ సాటి ఉద్యోగులకు కానీ ఎవరికీ చెప్పుకోలేక, అధికార పార్టీ వారితో కూడా చెప్పుకోలేక ఏగత్యంతరం లేకచివరకుఆత్మహత్యకుప్రయత్నించిందని .కూటమిప్రభుత్వం,ఇక్కడున్న అధికారులు తక్షణం ఆమెకు రక్షణ కల్పించి ఎవరైతే వైసీపీ సర్పంచ్ సత్యం శెట్టి వెంకటరమణ ఉన్నారో అతని బారి నుండి కాపాడాలని డిమాండ్ చేశారు.

ఆమె పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాలన్నీ ఎక్కడ ఆమెను వేధిస్తున్నారో అక్కడేధర్నాకికూర్చుంటామనిహెచ్చరించారు. ఈ విషయం పై కేసు నమోదు చేసి డి.ఎస్.పి విద్య ఇన్విస్టిగేషన్ చేస్తున్నట్టు బిక్కవోలుఎస్సై రవిచంద్ర తెలయచేసారు.

## రామాలయం నిర్మాణానికి రూ.50,116/- అందజేసిన ఎలిగేటి శంకర్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

హనుమాన్‌జయంతి సందర్భంగా చొప్పదండిలోని కోదండ రామాలయ నిర్మాణానికి చొప్పదండికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఎలిగేటి సుధాకర్ చిన్న బాపు ఎలిగేటి శంకర్ హైదరాబాద్ వాస్తవ్యులు. మన చొప్పదండి రామాలయ నిర్మాణానికి గాను తన వంతుగా మొదటి చందాదారుడు 50,116/- రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఎలిగేటి శంకర్ మరియు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఆ కోదండ రాముని ఆశీస్సులు ఉండలని ఆలయ ఆణువంశీక అర్చకులు ఆశీర్వచనలు అందజేసి అర్చన చేసి శాలువాతో సన్మానించిన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సింహాచలం జగన్మోహన్ స్వామి, సింహాచలం హరికృష్ణ, సింహాచలం పాపయ్య, సింహాచలం విశ్వమోహన్ (కన్నయ్య) పాల్గొనడం జరిగింది. ఆలయ అర్చకులు మాట్లాడుతూ.. ఆ కోదండ రాముని ఆశీస్సులు ఎల్లవేళలా చొప్పదండి ప్రజలకు ఉండాలని కోరుకుంటున్నారు. ప్రాచీన కాలంనాటి శ్రీ కోదండ రామాలయ నిర్మాణానికి సహకరించు దాతలు ఆలయ కమిటీ సభ్యులు సింహాచలం జగన్ మోహన్ స్వామి o91 9848765282 సింహాచలం హరికృష్ణ o91 9848951775 సింహాచలం ప్రభాకర చార్యులు o91 9848397525 సింహాచలం విశ్వమోహన్ o91 9989590856 లను వీరి ఫోన్ నంబర్స్ పై సంప్రాందించాలని కోరుకున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తుంబురు.దయాకర్ రెడ్డి,భూక్యా సురేష్ నాయక్



జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి :

గురువారం ఎదులాపురం మున్సిపాలిటీ, పెద్దతండా కి చెందిన బోడా.భద్రు(లేటు) బుజ్జి ల కుమారుడు రవి, సుష్మ ల వివాహ వేడుక కార్యక్రమం పెద్దతండా నందు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ,సమాచారశాఖమంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు బహుకరించి, నిండునూరేళ్ళు చల్లగా ఉండాలని వధూవరులను ఆశీర్వదించారు.వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ధారావత్.రామ్మూర్తి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులుబానోత్.కిషోర్,బానోత్.హరినాథ్, పూల్య ,సుమన్,నగేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సందే వెంకటేష్ మృతి బాధాకరం

## ఆర్థిక సహాయం చేసిన తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి



మే 22 (జనసముద్రం న్యూస్ చింతపల్లి)

చింతపల్లి మండలం తీదేడు(వెంకటంపేట)గ్రామానికి చెందిన సందే వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందారు.మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి తండ్రి సందే సాయిలు కు 5000 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసి అందజేసిన తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి .ఈకార్యక్రమంలో తీదేడు మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, దాసరి మారయ్య, మల్లిగారి యాదయ్య,చంద్రయ్య, కోటయ్య,సందే లక్ష్మయ్య, పల్లెటి నర్సింహా, రొడ్డ శ్రీను,సాయి,బిక్షం, వెంకటయ్య, రామలింగం,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

## పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్



జనసముద్రం న్యూస్ కోహెడ మే 22 : (కోహెడ ప్రసాదరావు )

హనుమజ్జయంతి పర్వదినాన్ని పురస్కరించమని హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లం బజార్ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు.

గత మూడేళ్ల క్రితం హనుమజ్జయంతి పర్వదినం రోజున ప్రతిష్టాపన జరపు కొన్న ఈ ఆలయంలో హనుమజ్జయంతి రోజున వార్షికోత్సవం నిర్వహించడంతోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాల్ని గురువారం నిర్వహించారు. ఆంజనేయ స్వామి విగ్రహానికి సింధూర పూజ, పంచామృత అభిషేకము, తమలపాకులచే పూజా కార్యక్రమం నిర్వహించారు.

హోమం కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు భక్తులచే హనుమాన్ చాలీసా పారాయణం కొనసాగించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్ని నిర్వహించారు. స్వామివారికి మంగళహారతి ఇచ్చి కొలిచారు. అర్చకులు డాక్టర్ రామక మోహన్ శర్మ పూజా కార్యక్రమాల్ని నిర్వహించగా అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ భక్తుల సౌకర్యం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ పట్టణంలోని పలువురు ప్రముఖులు ఆంజనేయ స్వామి భక్తులు మాల దీక్ష దారులు మహిళలు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ దేవాలయంలో హనుమాన్ దీక్ష ఇరుముడులు పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:

పాల్వంచ కేటీపీఎస్ లోని రాధాకృష్ణ, దేవాలయంలో హనుమాన్ దీక్షపరులు ఇరుముడులు కట్టుకొని కొండగట్టు బయలుదేరి వెళ్లారు. హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసుకున్న అనంతరం దీక్షపరులు ఇరుముడులు కట్టుకున్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదానం కార్యక్రమాన్ని కొత్వాల, ప్రారంభించారు.

ఈకార్యక్రమంలో గురు స్వాములు శివరామకృష్ణ, బాలాజీ, నరసింహ, రమేష్, అశోక్, ప్రతాప్, తిరుపతి, దుర్గాప్రసాద్, శేషు, ప్రన్విత్, ఉపేందర్, శశి నందన్, ఉపేందర్ స్వామి, కాంగ్రెస్ నాయకులు సందు ప్రభాకర్, కేసులాల్ నాయక్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, మాలోత్ కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తాటియాకులగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలు గ్రామపంచాయతీ అధ్యక్షులుగా గంధం వెంకటేశ్వరావు



జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి మే 22

ఏలూరుజిల్లా జీలుగుమిల్లి మండలం తాటియా కులగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలు వేయడం జరగగా ఈ కమిటీ సభ్యులందరినీ పంచాయతీ నాయకులందరినీ ఆలోచించి గంధం వెంకటేశ్వరావుకి తెలుగుదేశం పార్టీ నుంచి పంచాయతీ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నెంబర్లుగా రావూరి నాగేశ్వరావు వనమా పోతురాజు నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాటీ యాకులగూడెం గ్రామం పంచాయతీ సర్పంచ్ వనమా రాంబాబు కొత్తపల్లి వెంకటేశ్వరరావు కొడెలి చిన్ని కొండపర్వ రాంబాబు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram